నవతెలంగాణ
సబ్బండ వర్గాల పక్షం... (ప్రజల పక్షం) — మనసున్న తెలుగు దినపత్రిక
వరంగల్
1
గురువారం | జనవరి 23, 2025 | www.navatelangana.com

లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శనకు భారీగా తరలిరావాలి

- ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

నవతెలంగాణ-వరంగల్

హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కులాలందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య అన్నారు. బుధవారం వరంగల్‌లోని ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య స్వగృహంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అందరు ఒక్కటి కావాలని, ఇంటికో డప్పుతో మాదిగ, మాదిగ ఉపకులాలు తరలిరావాలని తెలిపారు. ప్రజాస్వామిక వాదులు అందరూ ఏకతాటిపైకి రావాలన్నారు. పార్టీలు, ప్రజా సంఘాలన్ని విబేధాలు మరచి సుప్రీం కోర్ట్ తీర్పును స్వాగతించాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గజ్జెల లింగమూర్తి, లక్ష డప్పులు వేల గొంతులు వరంగల్ తూర్పు నియోజక వర్గ కో-కన్వీనర్ లింగాల ఇమ్మానియల్, ఎమ్మార్పీఎస్ తొలితరం నాయకులు పోలేపాక యాదగిరి ప్రసాద్, గద్దల కుమార్, సకల కళా సాంస్కృతిక మండలి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో కలెక్టర్ పూజలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ సీఈవో రాంరెడ్డి, స్థానిక తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎస్సై బి.ప్రవీణ్‌కుమార్, కొంకపాక పంచాయతీ కార్యదర్శి సదానందం, ఆలయ చైర్మన్ బెల్లం రాధికరాజు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలి

- డీఆర్‌డీవో కౌసల్యాదేవి



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆదర్శవంతంగా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని డీఆర్‌డీవో కౌసల్యాదేవి అన్నారు. బుధవారం చెన్నరావుపేట, నెక్కొండ గ్రామ సంఘాల వివోఏల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో కౌసల్యా దేవి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరపు లక్ష్యాలను పూర్తిస్థాయిలో ముందస్తుగా జనవరిలోనే పూర్తి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. సకాలంలో పనులు పూర్తి చేయడంలో సిబ్బంది పోటీపడి పని చేయాలని, పూర్తి జవాబు దారితనంతో ఆదర్శవంతంగా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాల్సిందిగా తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధిలో దేశానికి మన రాష్ట్రంలో వరంగల్ మార్గ దర్శకంగా ఉందని, ఆర్థిక అంశాల అభివృద్ధితో పాటు సామాజిక, మానవీయ, కోణంలో కూడా ఆదర్శవంతంగా మహిళ సంఘాలు రోలింగ్ ట్రోఫీని గెలుచుకున్న చెన్నారావుపేట టీంకు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, మండలాల సమాఖ్య అధ్యక్షులు, హైమా, లావణ్య, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు దయాకర్, అనిత, స్త్రీనిధి ఆర్ఎం సైదయ్య, జిల్లా ఏపీఎంలు ప్రేమ్‌రాజ్, సుధాకర్, మండల ఏపీఎంలు శ్రీనివాస్, ఈశ్వర్, సీసీలు శారదా. రవి, వెంకట్, ఏకాంబరం, కట్టయ్య, మాణిక్యం, సుజాత, శ్రీలత, మంజుల, వీవోఏలు జ్యోతి, అరుణ, రమ్య, అస్మా, రమా, కుమారస్వామి, రామ్మూర్తి, చారి, వెంకట్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

చదివేది దరఖాస్తుదారుల సంఖ్య మాత్రమే

- మంజూరైన లబ్దిదారుల జాబితా కాదు
- దరఖాస్తు చేయని వారికి మరో అవకాశం
- ఎంపీడీఓ రవీందర్



నవతెలంగాణ-సంగెం

మంగళవారం నుండి జరుగుతున్న గ్రామసభలలో చదివేది సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య మాత్రమేనని పూర్తి లబ్ధిదారుల జాబితా కాదని ఎంపీడీఓ రవీందర్ వివరణ ఇచ్చారు. బుధవారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ప్రజలు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో రేషన్ కార్డు, ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలకు అర్హులైన వారిని గుర్తించి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి 26 నుండి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈనిర్ణయానికి కట్టుబడి గ్రామాలలో సర్వే చేసి అర్హత ఉన్న వారి పేర్లను గ్రామ సభల్లో చదివి వినిపిస్తున్నామన్నారు. ఇంకా ఎవరైనా అర్హత ఉండి దరఖాస్తు చేయనివారు ఇప్పటికైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ సభల్లో చదివే దరఖాస్తుదారుల సంఖ్యను, మంజూరైన లబ్ధిదారుల సంఖ్యగా చూడొద్దని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో అర్హత కలిగిన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. రామచంద్రాపురం గ్రామంలో రేషన్ కార్డు కోసం 214 మంది, ఇందిరమ్మ ఇండ్ల కోసం 279 మంది, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా కోసం 53 మందిని దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. రైతు భరోసా కోసం గతంలో ఇచ్చిన రైతుబంధులో 17 మంది అనర్హులను గుర్తించి తొలగిస్తున్నట్లు తెలిపారు.

అధికారులతో వాగ్వివాదానికి దిగిన ప్రజలు

ప్రజలు అడిగిన ప్రశ్నలకు అధికారులు నివ్వెర పోయారు. అనర్హులను అర్హులుగా గుర్తించారని ప్రజలు అధికారులను నిలదీస్తున్న సందర్భంలో అధికారులు ఏమీ చెప్పలేని పరిస్థితుల్లో ఎంపీడీవో కల్పించుకొని ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా గాని, ఇతర పథకాలకు కోసం మరోమారు సర్వే చేపిస్తానని హామీ ఇచ్చి గొడవను సర్దుమణిగేలా చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్, ఉపాధి హామీ పథకం టీఏ రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదురాల రాజు, అచ్చనాగరాజు, విలాసాగరం వెంకటేశ్వర్లు, బాబు సారయ్య, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 29వ డివిజన్ కుంటి భద్రయ్య గుడి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో స్థానిక వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మేయర్ ప్రసంగించిన అనంతరం వివిధ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పూర్ణ, నాయకులు బుద్ధ జగన్, రుద్ర శ్రీనివాస్, తాళ్ళపెల్లి సంతోష్, గొల్ల రాజయ్య, ఎర్ర రాజు, శ్రీరాముల సురేష్, కిరణ్, అక్బర్, తహసీల్దార్ ఇక్బాల్, టీఎంసీ రమేష్, ఆర్ఐలు విజయ్, గిరి బాబు, లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాలను అమలు చేస్తున్న తరుణంలో అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి అన్నారు. మండలం లోని గోపనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె పాల్గొని దరఖాస్తులను పరిశీలించి అనంతరం మాట్లాడారు. ఈనెల 26 నుండి ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల గురించి గ్రామస్థులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా అర్హులను గుర్తించేందుకు పరిశీలనలు చేస్తున్నట్లు చెప్పారు. ఈప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి ఒక్క పేదవారికి పథకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇందుకుగాను సంబంధిత అధికారులు పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమం జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డీపీవో కల్పన, తహసీల్దార్ టి.వెంకటస్వామి, మండల పశువైద్యాధికారి కె.రాజు, స్థానిక ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాలలో దూపతండా, రోళ్లకల్, మాల్యా తండా, భట్టు తండా, సీకేతండా, మంజాల కుంటతండాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యం లో గ్రామసభలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఆయా గ్రామపంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక

వర్ధన్నపేట:

గ్రామాలలో లబ్దిదారుల ఎంపిక గ్రామసభల ద్వారా అర్హులని ఎంపిక చేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలం కడారి గూడెం గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభకు జిల్లా కలెక్టర్ సత్య శారద హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులనే ఎంపిక చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పీ సీఈవో రాంరెడ్డి, మండల తహశీల్దార్ విజయ్ సాగర్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరిలు, వ్యవసాయ శాఖాధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికై అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ప్రజాపాలన వార్డు సభల్లో దరఖాస్తులను స్వీకరించాలి

మున్సిపల్ పాలకవర్గ చివరి

- కౌన్సిల్‌లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణాభివృద్ధి కోసం చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పాలవర్గ చివరి సమావేశంలో పలు ఎజెండాలపై చర్చించి తీర్మాణం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ, డ్రైనేజీ కాలువల నిర్మాణాలను చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు అందజేసిన దరఖాస్తులను వార్డు సభల్లో పరిశీలించాలని, దరఖాస్తు చేసుకోని వారు సభల్లో అందజేయాలన్నారు. ఇందుకోసం కౌన్సిలర్‌లు, అధికారులు సమన్వయంతో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలని సూచించారు. ఈసమావేశంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా సమస్యలపై కౌన్సిలర్‌లు ప్రస్తావించారు. అధికారులు వెంటనే పరిష్కారించాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో పి.ఉమారాణి, కమిషనర్ జోనా, ఇన్‌ఛార్జ్ మేనేజరర్ టి.సంపత్, ఏఈ కె.రాజేష్, జేఏవో రజనీ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బి.నాగరాజు తదితర కౌన్సిలర్‌లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలి



- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్
- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 104 కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకపోతే దశల వారిగా ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాలకు ఆరు నెలలకు సంబంధించిన సరిపడా బడ్జెట్ విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలోని 32 జిల్లాలకు సంబంధించిన ఉద్యోగుల వేతనాల చెల్లింపు పూర్తయిందని ఒక్క వరంగల్ జిల్లాలోనే వేతనాలు విడుదల చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని జిల్లా యంత్రాంగాన్ని ప్రశ్నించారు. ఇప్పటికే జిల్లా అధికారులను కలసి వినతి పత్రాలు సమర్పించిన కూడా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని, ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండడం వలన కుటుంబాలను సాదడం కోసం ఆత్మాభిమానాన్ని చంపుకొని అప్పులు చేద్దామన్న ఇచ్చేవారు లేక దుర్భర జీవితాలను అనుభవిస్తూ రెగ్యులర్‌గా విధులకు హాజరవుతున్న జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని మూడు రోజుల్లో ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, లేనిఎడల ఈనెల 27న సోమవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో పర్లపల్లి శ్రీనివాస్, రాజ్‌కుమార్, సృజన, మధు, క్రాంతి కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాబితాలో అనర్హుల పేర్ల పై ప్రజల ఆగ్రహం

- తుది జాబితా కాదని ముసాయిదా జాబితా మాత్రమేన్న అధికారులు
- నెక్కొండ గ్రామసభలో ప్రశ్నల వర్షం

నవతెలంగాణ-నెక్కొండ



ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు పథకాలపై నిర్వహిస్తున్న గ్రామసభల్లో అధికారులపై ప్రశ్నల వర్షం పడుతోంది. అనర్హులకు జాబితాలో పేరు రావడంతోపాటు స్థానికంగా అందు బాటులో లేనివారి పేర్లు జాబితాలో రావడం పట్ల గ్రామస్తులు గ్రామసభల్లో ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు అధికారులకు నిలదీతకు ముందుకెళుతున్నారు. నెక్కొండ మండలంలో బుధవారం నెక్కొండ, రెడ్లవాడ, గొల్లపలి, చెరువుముందుతండా, అజ్మీరమంగ్యాతండా, నక్కలగుట్టతండా గ్రామాల్లో ఆత్మీయ ఇందిరమ్మ బరోసా, రైతు బరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై లబ్దిదారులు నివేదికలపై గ్రామసభలు సాగాయి. ఈసందర్భంగా నెక్కొండ గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారి తహసీల్దార్ రాజ్‌కుమార్ అధ్యక్షతన సాగిన గ్రామసభకు మార్కెట్ ఛైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్ మారం రాము, ఏఈవో వసంతా, ఏపీఓ జాకబ్‌తోపాటు గ్రామస్థులు హజరవగా పంచాయతీ కార్యదర్శి సదానందం ఇందిరమ్మ ఇళ్ల, ఆత్మీయ ఇందిరమ్మ బరోసా, కొత్త రేషన్ కార్డుల జాబితాను చదివి గ్రామస్థులకు తెలియపరిచారు. దీంతో అనర్హులు, ఉపాధి హమీ పనికి రాని కూలీలు, ఇంటికే పరిమితమై, హైదారాబాద్ తదితర ప్రాంతాల్లో నివాసముంటున్న వ్యక్తుల పేర్లు జాబితాలో రావడంపై ఉపాధి కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డులు, చేర్పులు కోసం ఆన్‌లైన్‌లో, ప్రజాపాలనల్లో వందలమంది దరఖాస్తు చేసుకోగా కొంతమంది పేర్లు రావడంలో ఇదేంటి మేము అర్హులం కాదా అంటూ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతోపాటు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో సైతం ఇళ్లు ఉన్నవారికి తప్పా అర్హులకు ఎవరికి జాబితాలో చోటు దక్కకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామసభలో వెల్లడించిన జాబితాలోని పేర్లు తుది జాబితా కాదని, ముసాయిదా జాబితా మాత్రమేనని అధికారులు చెప్పడంతో జాబితాలో పేర్లు రాని ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు ఎగబడ్డారు. రోజువారిగా లబ్దిదారులనుండి దరఖాస్తులు స్వీకరిస్తామని తహసీల్దార్ రాజ్‌కుమార్, కార్యదర్శి సదానందంలు ప్రకటించారు. రెడ్లవాడ గ్రామసభలో ఎంపీడీవోప్రవీణ్‌కుమార్, గొల్లపల్లిలో ఏఓ నాగరాజు, చెరువుముందుతండాలో డీటీ రవి, అజ్మీర మంగ్యాతండాలో సూపరింటెండెంట్ దయాకర్, నక్కలగుట్టతండాలో మిషన్‌భగీరథ ఏఈ రాజేష్‌లు హజరుకాగా పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఉపాధి హమీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు యువతేజం జాతీయ ప్రతిభ అవార్డు పురస్కారం

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన ఇల్లందుల అంబేద్కర్ బురహాన్ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొంతకాలంగా కవిత్వాలు, పాటల రచనలలో ప్రతిభ కనబరుస్తున్నాడు. ఈ మధ్యకాలంలో రచించిన మహిళ ఎటు వైపు, కాలుష్యమే కారుణ్య మరణాలు, అమ్మ నాన్నలది వృథా శ్రమేనా, ఏది అసలైన బాల్యం మొదలైన సామాజిక స్పృహ కలిగిన కవిత్వాలను, పాటలను గుర్తించిన వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, టీఎస్‌ఏ రికార్డ్స్ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ పట్టణంలోని శ్రీకౌత పూర్ణనంద్ విలాస్ కళా వేదికలో బుధవారం జరిగిన కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కె.ప్రతాప్ యువతేజం జాతీయ ప్రతిభ పురస్కారాన్ని అందజేశారు. ఈసందర్భంగా రాయపర్తి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అవార్డు గ్రహీత అంబేద్కర్ కు అభినందనలు తెలిపారు.

లక్ష ఉత్తరాలతో రాజ్యాంగ చైతన్య ఉద్యమం

నవతెలంగాణ-నర్సంపేట

ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష ఉత్తరాలతో భారత రాజ్యాంగ చైతన్య ఉద్యమం చేపడుతన్నట్లు డీఎస్పీ మండల అధ్యక్షులు సంగాల శివకృష్ణ తెలిపారు. బుధవారం సమావేశంలో మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రాజ్యాంగం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఈలక్ష ఉత్తరాలు రాసి సీఎం రేవంత్ రెడ్డికి పంపిస్తామన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యాయన్నారు. రిపబ్లిక్ డే రోజు జాతీయ జెండా వందనం రాజ్యాంగ పుస్తకం, డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించాలన్నారు. విద్యా సంస్థల్లో తప్పని సరిగా రాజ్యాంగ పీఠికను ఉదయం ప్రార్ధన సమయంలో వర్తింపజేయాలన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలన్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




ఎస్సారెస్పీ నీటితో 45 ఎకరాల పంట నష్టం..

- ఎస్సారెస్పీ కెనాలి గేటు తెరిచిన గుర్తుతెలియని వ్యక్తులు
- రామోజీ కుమ్మరిగూడెంతండాలో నీట మునిగిన 45 ఎకరాల వరి నాట్లు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం రామోజీ కుమార్‌గూడెంతండా శివారులో డీబీఎం-53ని గుర్తుతెలియని వ్యక్తులు గేటు విప్పడంతో సుమారు 45 ఎకరాల వరకు వరినాట్లు నీట మునిగాయి. గత 15 రోజుల క్రితమే వరి నాట్లు వేసుకున్న గిరిజన రైతులు ఒకసారిగా ఎస్సారెస్పీ నీటితో వరి నాట్లు కొట్టుకుపోయి పొలాలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందారు. బుధవారం ఉదయం పొలాల వద్దకు వచ్చిన రైతులకు ఒక్కసారి వరద ప్రవాహంతో పొలానికి వెళ్లడంతో ఆందోళన చెంది తండావాసులకు సమాచారం ఇవ్వడంతో బాధిత రైతులంతా ఉదయాన్నే కెనాల్ వాటర్‌ను, పంట పొలాలను చూసి ఆందోళన చెందారు. స్థానిక ఎస్సారెస్పీ ఏఈ మహమ్మద్ జమాల్‌తో పాటు డీఈ హర్షవర్ధన్‌కు సమాచారం ఇవ్వడంతో అధికారులు నీటిని ప్రవాహం తగ్గేవిధంగా నిలుపుదల చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు కెనాల్ గేటును విప్పడంతో ఈఘటన జరిగినట్లు నిర్ధారించారు. గుర్తుతెలియని వ్యక్తులపై రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతులు మల్లు నాయక్ తెలిపారు. సుమారు 45 ఎకరాల వరకు వరినాట్లు మునిగి పొలాలు నీటితో జలమయమైనట్లు బాధిత రైతులు పాండ్యా చందర్, యాకూబ్, గోషాల్, నాణ్య, ముఖ్యమల్లు, రైతులు తెలిపారు. గత సంవత్సరం కూడా ఇదే విధంగా తండా కింద ఉన్న కుంటకు నీరందాలని కింది రైతులకు నీటి కోసమే కొందరు వ్యక్తులు చేసిన పని అంటూ పలువురు ఆరోపించారు. అనవసరంగా పేద, మధ్యతరగతి రైతులకు పంట నష్టం జరిగిందని, తమకు ఎవరు న్యాయం చేస్తారని, బాధిత రైతులను ఆదుకోవాలని స్థానిక రెవెన్యూ అధికారులను, ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, జిల్లా కలెక్టర్‌లను కోరుతున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సెంట్రల్ టీం



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, నేషనల్ హెల్త్ మిషన్ సెంట్రల్ టీంలు బుధవారం సందర్శించారు. ఈసందర్శనలో భాగంగా జాతీయ కుటుంబ సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేసే తీరును పరిశీలించారు. ఆరోగ్య కార్యక్రమాలను సిబ్బందిని అడిగి తెలుసుకొని ప్రజలకు సకాలంలో అందించాలని సూచించారు. సంక్షేమ, ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై పలు సూచనలు అందించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాష్, మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ విజయ్‌కుమార్, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ప్రోగ్రాం ఆఫీసర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి, అర్చన డీపీవోలతో తదితర సిబ్బంది పాల్గొన్నారు.

పంచధన్ సొసైటీ ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



మహబూబియా పంచధన్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వరంగల్ నగరంలోని మట్టేవాడ, షేర్పూర్ మస్జీద్ జామియా, మహబూబియా పంచధన్ కళాశాలలో 45వ ఉర్సు ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మహమ్మద్ జాఫర్ 1934లో మహబూబియా పంజథన్ ప్రాథమిక పాఠశాలను తన సొంత ఇంట్లో ప్రారంభించి విద్యార్థులకు పాఠాలు చెప్పే వారిని గుర్తు చేశారు. అలా ప్రారంభించిన పాఠశాల నేడు మహబూబియా పంచధన్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా అనేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు కులమతాలకతీతంగా వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో హజ్రత్ అల్‌హాజ్ మౌల్వీ, హహమ్మద్ జాఫల్, సాహేబ్ సొసైటీ ఫౌండర్, అల్ సునునీ, అల్‌ఖాద్రీ రహ్మతుల్లాహి అలైహ్, హజ్రత్ సయ్యద్‌షా మొహియొద్దీన్ అహ్మద్, బఖ్తియారీ అల్‌జిలానీ, అల్ మారూఫ్ హసీబ్ పాషా, హహమ్మద్ జాఫర్ కుటుంబ సభ్యులు హహమ్మద్ హంఫ్రాన్ అహేమ్మద్(సొసైటీ సభ్యులు) మొహమ్మద్ ఇర్ఫాన్ అహ్మద్, మొహమ్మద్ అల్ ఇమ్రాన్(సొసైటీ సభ్యులు) మొహమ్మద్ ఖాజా అల్ మన్నన్, మొహమ్మద్ ఖాజా, సుల్తాన్ జాఫర్, ఓస్మాని సొసైటి సెక్రటరి, ఖాజా మొహమ్మద్ హసన్, షరీఫ్, ఎగ్జిక్యూటివ్ అఫీషర్ మొహమ్మద్ షహ దతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
2
గురువారం | జనవరి 23, 2025 | www.navatelangana.com

హెల్మెట్ ధరించే వాహనం నడపాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా వాహనదారులకు అన్నారు. జాతీయ రోడ్డుభద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డురవాణాశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బైక్‌ర్యాలీకి సీపీ ముఖ్య అతిథిగా హాజరుకాగా పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ధరించే వాహనం నడపాలన్నారు. హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని వాహన ప్రమాదాల్లో అధికంగా తలకుగాయాలై వాహనదారుడు మృతిచెందుతున్నాడన్నారు. ప్రతి వాహనదారుడు క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు.

మీ అధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఏసీపీలు సత్యనారాయణ, నాగయ్య, ఆర్ఐలు స్పర్జన్‌రాజ్, సతీష్, చంద్రశేఖర్, రోడ్డు రవాణాశాఖ పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభల్లో రసాభాస

- అర్హులైన వారి పేర్లు లేవంటూ ఆందోళన

నవతెలంగాణ-భీమదేవరపల్లి



మండలంలోని చంటయ్యపల్లి, ధర్మారం, మాణిక్య పూర్, గట్ల నర్సింగాపూర్, ముల్కనూర్, కొత్తపల్లి, సాయినగర్, రంగయ్యపల్లి గ్రామాల్లో బుధవారం సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు ని ర్వహించారు. అధికారులు రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మాత్రమే చదివారు. గ్రామ సభల్లో కి వ చ్చిన ప్రజలు అర్హులైన వారిపేర్లు చదువుతారని ఆసక్తిగా విన్నారు. అందరి పేర్లు చదువుతుండడంతో అసలు లబ్ధిదారుల పేర్లు చదవాలని సభా వేదికలపై వచ్చి ఆందోళన చేశారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మాత్రమే చదివామని అర్హులైన లిస్టు మరికొద్దిరోజుల్లో వస్తుందని తెలిపారు. దీంతో ఇంత మాత్రాన గ్రామసభలు ఎందుకని ప్రజలు ప్రశ్నించారు. మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో రుణమాఫీ కాలేదంటూ కొందరు రైతులు నిరసన తెలిపారు. ఎస్ఐ సాయిబాబు గొడవ వద్దంటూ సముదాయించారు. గ్రామసభల నిర్వహణలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

అబాకస్‌లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నయీంనగర్



అబాకస్ పరీక్షలో వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్‌స్కూల్ ఎన్జీవోస్ కాలనీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. స్కూల్‌చైర్మన్ నల్ల వాసుదేవరెడ్డి మాట్లాడుతూ అబాకస్ పరీక్షలో 40 పాఠశాలకు పైగా పాల్గొన్నాయని అందులో తమ స్కూల్ నుండి పాల్గొన్న విద్యార్థుల్లో మొదటి స్థానం శ్రీమాన్‌రెడ్డి, తృతీయ స్థానం కృష్ణశ్రీ సాధించారని అలాగే 15 మంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. అనంతరం విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వప్న, ప్రిన్సిపల్ సమత, అబాకస్ టీచర్ హారిక తదితరులు పాల్గొన్నారు.

సీపీని కలిసిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అక్కనపెల్లి ప్రవీణ్ కుమార్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నీతి, నిజాయితీతో పనిచేయాలని ఎస్ఐకి సూచించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

నవతెలంగాణ-ఆత్మకూరు

బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలం అగ్రంపహాడ్‌లో మాదాసీ సుశీలమ్మ మృతిచెందగా బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో లేతాకుల సంజీవరెడ్డి, కాంతాల కేశవరెడ్డి , మాదాసి రాజు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కిట్స్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, వరంగల్ ఏసీపి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు జనవరి 1 నుంచి 31 తారీకు వరకు రోడ్డు భద్రతపై అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతుందన్నారు.రోడ్డు భద్రతా మనందరి బాధ్యత అని, ట్రాఫిక్ రూల్స్ పాటించి , ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కిట్స్ ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. సతీష్ చంద్ర, అదనపు పిఓ, ఎస్.భార్గవి, ప్రొఫెసర్ ఎం.శ్రీలత, ప్రొఫెసర్, ఎం.నర్సింహారావు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, ఫిఆర్ఓ విభాగాధిపతి డాక్టర్ డి.ప్రభాకరాచారి, అధ్యాపకులు, 260 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు : కలెక్టర్ పీ.ప్రావీణ్య

- జాబితాలో పేరులేని వారు దరఖాస్తు చేసుకోవాలి





నవతెలంగాణ-నడికూడ

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు కూడా నిరుత్సాహ పడవద్దని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా, ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలు ఏర్పాటు చేశారు. మండల పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య రాయపర్తి గ్రామ సభకు ముఖ్యఅతిథిగా హాజరుకాగా గ్రామస్తులు వారి సమస్యలను తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో చాలావరకు అవకతవకలు ఉన్నాయని అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందజేస్తామని సంక్షేమ పథకాల జాబితాలో పేరు లేనంత మాత్రాన ఎవరు అధైర్యపడకూడదని గ్రామసభలోనే పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని త్వరలోనే వారి జాబితా కూడా వస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామసభలో కాంగ్రెస్ నాయ కులే సంక్షేమ పథకాలు మాకు రాకుండా అడ్డుకుంటున్నారని నాయకులపై మహిళలు ఆగ్రహంవ్యక్తంచేశారు. ప్రారంభం నుండి గ్రామంలో లబ్ధిదారుల ఎంపికలో చాలా వరకు అవకతవకలు ఉన్నాయని లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ నేతలు చే తివాటం ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. సర్ది చెప్పినా ససేమిట అంటూ మా పేర్లు కూడా ఇప్పుడే జాబితాలో రావాలంటూ గ్రామంలోని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఆర్డీఓ డాక్టర్ కే.నారాయణ, తహసిల్దార్ నాగరాజు, నవీన్‌కుమార్, ఇంచార్జీ ఎంపీడీవో చేతన్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ అధికారి జైసింగ్, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగాలతో నూతన ఆవిష్కరణలు

నిత్యం ప్రయోగాలతో విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు తెరతీయాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. బుధవారం నడికుడ జెడ్పీహెచ్ ఎస్‌లో సీవీ రామన్ సైన్స్‌లాబ్, సావిత్రిబాయి పూలే గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం సైన్స్ ప్రయోగాలు చేయాలని, గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని, 10వ తరగతి విద్యార్థులు మంచిఫలితాలు సాధించాలని, కిచెన్ గార్డెన్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు శ్రమ పట్ల అవగాహ పెరుగుతుందని ఉపాధ్యాయులందరినీ మెచ్చుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య సొంత ఖర్చులతో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్స్, నోట్ బుక్స్, పెన్సిళ్లను అందజేశారు. అలాగే పాఠశాలలో పెంచిన కిచెన్ గార్డెను పరిశీలించారు. తహసిల్దార్ నాగరాజు సైన్స్ మెటీరియల్, గ్రంథాలయ పుస్తకాలు స్టేషనరీ, కిచెన్ గార్డెన్ గింజలను రూ.15వేలు, సంపత్ రెడ్డి సైన్స్ లాబ్‌లో శాస్త్రవేత్తల ఫ్లెక్సీలకు రూ.4500లు గండ్ర రాంరెడ్డి జ్ఞాపకార్థం మార్క సత్యనారాయణ రివాల్వింగ్ చైర్, టేబుళ్లకు రూ.8200లు, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్ రూ.2500లు విలువగల సైన్స్ కిట్ మెటీరియల్ అందజేశారని హెచ్ఎం కె.హనుమంతరావు ఎంఈఓ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నారాయణ, తహసిల్దార్ నాగరాజ్, ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్, జయ, శివ చేతన్, సుమలత, శ్రావణ్ కుమార్, శ్రీనివాసరెడ్డి, తిరుపతి, సుభాని, శివకుమార్, శారద అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు రూ.26వేల వేతనం ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ-సుబేదారి



మున్సిపల్ కార్మికులకు 26,000 కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టరేట్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో భారీఎత్తున ధర్నా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని, పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం 22న కామ్రేడ్ బరుపట్ల మహేష్ అధ్యక్షతన సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టి.ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాం నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అనేక దఫాలుగ పోరాటాలు నిర్వహించినప్పటికీ, టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు కూడా పెంచకుండా కార్మికుల జీవితాలతో చెలగాట మాడిందని, అందుకే రాష్ట్రంలోని కార్మిక వర్గమంతా గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం జరిగిందని విమర్శించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా 11 నెలలు అవుతున్నప్పటికీ మున్సిపల్ కార్మికుల జీతాలు గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేస్తామని చెప్పి, మొండి చేయి చూపిస్తుందని, ఇప్పటికైనా రాబోయే బడ్జెట్ సమావేశాలలో మున్సిపల్ కార్మికులకు రూ.26 వేలు కనీస వేతనాలను పెంచే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. లేనట్లయితే రాబోయే కాలంలో మున్సిపల్ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకైనా వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నా అనంతరం డిమాండ్స్ తో కూడిన మెమోరాండం అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డికి ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ మునిసిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాస బాబు, కాజీపేట మండల కమిటీ కార్యదర్శి ఎర్ర నరేష్, హనుమకొండ మండల అధ్యక్షులు ఇమ్మడి విద్యాసాగర్, సదానందం. హసన్ పర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సంఘాల రాజు, ఉపాధ్యక్షులు తిప్పారపు సునీల్, అనుదీప్, జిల్లా కమిటీ సభ్యులు మంద సువర్ణ, చిన్ని, కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఫ్లెక్సీల రగడ

- ఎమ్మెల్సీ ఫోటో లేదంటూ ఫ్లెక్సీ తొలగించిన బిఆర్ఎస్ నేతలు

నవతెలంగాణ-నడికూడ

ప్రభుత్వ పథకాలకు అర్హులైన నిరుపేదల ఎంపిఎ చేసేందుకు ఏర్పాటు చేస్తున్న గ్రామసభలు రసాభాసగా మారుతున్నాయి. తమ నాయకుడి ఫొటోఫ్లెక్సీలో ఏర్పాటు చేయలేదని ఫెక్సీనే బీఆర్ఎస్ నాయకులు తొలగించిన సంఘటన మండలంలోని వరికోల్ గ్రామంలో బుధ వారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని వరికోల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సభ మొదలు కాకముందే గ్రామసభ లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వరికోల్‌వాసి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫోటో ఎందుకు లేదంటూ కొందరు గ్రామంలోని బీఆర్ఎస్ నేతలు ఫ్లెక్సీని తొలగించారు. ఫ్లెక్సీ తొలగించడంతో బిఆర్ ఎస్, కాంగ్రెస్ నేతలు గ్రామ సభ లో అధికారుల ముందే వాగ్వివాదానికి దిగారు. పదవిలో ఉన్న ఎమ్మెల్సీ ఫోటో ఎందుకు ఉండదంటూ బిఆర్ ఎస్ నేతలు దేనికైనా రెడీఅంటూ రచ్చకెక్కారు. పరకాల సిఐ క్రాంతి కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి తొలగించిన ఫ్లెక్సీని గ్రామసభలో కట్టించి గ్రామసభ సజావుగా జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామసభ పూర్తి కావడంతో గ్రామస్తులు ఊపిరిపించుకున్నారు. వరికోల్ గ్రామంలో ఇరువర్గాలనేతలు ఎలాంటి అల్లర్లు లేకుండా ఉండాలని కక్ష సాధింపులతో కక్షలు పెంచుకొని ప్రవర్తించకూడదని సిఐ క్రాంతికుమార్ ఇరు వర్గాలకు తెలిపారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-జనగాం



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమల అకౌంట్లో రూ.2 లక్షల నగదు బదిలీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఏబీవైఎం మండల అధ్యక్షుడు రాజారపు రాజు, జీఎంపీఎస్ మండల కార్యదర్శి చిన్న రాజులు డిమాండ్ చేశారు. బుధ వారం గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం(జీఎంపీస్)జనగాం మండల కమిటీ అధ్వర్యంలో దేవస్థానం ఆవరణంలో జీఎంపీస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షులు పిడుగు దయాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు రాజారపు రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో వేస్తున్న క్యాలెండర్లో జీవోలు అలాగే ఏ నెలలో గొర్ల మేకలకు ఏ రోగం వస్తుందో అవగాహన వస్తుందని అన్నారు. గొర్లకాపర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం జిఎంపిఎస్ అని అన్నారు. గొల్ల కురుమలందరూ ఐక్యం కావాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం చేస్తున్న పోరాటంలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పిడుగు దయాకర్ నల్లబెట్ల చిన్న రాజు, నక్క కొమురయ్య శ్రీనివాస్, పిడుగురాజు కావాటి బద్వేల్ పిడుగు బాలరాజు పిడుగు రాజు పిడుగు యాకయ్య, పిడుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వ నిషేదిత గుడుంబాలను తరలిస్తున్న నలుగురు మహిళలను అరెస్ట్ చేసినట్లు పరకాల ఎక్సైజ్ సిఐ తాతాజీ మంగళవారం తెలిపారు. గుడుంబా స్పెషల్ డ్రైవ్లో భాగంగా మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో, పరకాల మండలంలోని పోచారం, కామారెడ్డి గ్రామాల్లో దాడులు నిర్వహించగా గట్లకానిపర్తి గ్రామానికి చెందిన మోరె మదనమ్మ, ఆకునూరి మమత, బొమ్మ శారద, పరకాలకు చెందిన సాదు సరోజనలో గుడుంబా విక్రయిస్తుండగా వారిని పట్టుకొని గుడుంబా స్వాధీనం చేస్తుకొని అరెస్ట్ చేసినట్లు సీఐ తాతాజీ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై సులోచన కానిస్టేబుల్ లకుణచారి, విజయ్ కుమార్‌లు ఉన్నారు.

సంక్షేమ పథకాల అమలుకే అర్హుల గుర్తింపు : ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి











నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అర్హులను గుర్తించేందుకు వార్డు సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని బుధవారం గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ పోతన ఆడిటోరియంలో జరిగిన వార్డుసభలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్ ల పంపిణి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, కార్పోరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, నాయకులు బంక సరళ, బంక సంబత్ యాదవ్, మొహమ్మద్ సమద్, మాడిశెట్టి రాజ్ కుమార్, గోల్కొండ సాంబయ్య, సయ్యద్ అజ్జర్, సజన్, కమల్, శివ ఏం. సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్న కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా అమలు చేయడం జరుగుతుంది అని బుధవారం 63వ డివిజన్‌లో నిర్వహించిన వార్డ్ సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండుసుధారాణి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలపై అపోహలు వద్దు అని పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఆందోళన చెందవద్దు అని అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం వార్డ్ సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సయ్యద్ విజయ శ్రీ రజాలి, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మహమ్మద్ అంకుష్, సయ్యద్ రజాలి, బంక సరళ, అరూరి సాంబయ్య, క్రాంతి భరత్, కొండ శివ, ఏంవి.రాజు, మానసమధు, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంతోష్,పాలడుగుల ఆంజనేయులు, షేక్ అజ్జర్ తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 డివిజన్లో బుధవారం ప్రజాపాలన వార్డు సభను నిర్వహించారు డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దరఖాస్తుల అధికారులకు అందించారు.ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా పరిషత్ సీఈఓ విద్యాలత హాజరై సభ జరుగుతున్న తీరును పరిశీలించి అధికారులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేసారు.ఈ కార్యమాన్ని ఉద్దేశించి 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకాహరిబాబులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక తీసుకున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించేకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు దూలం సదానందం గౌడ్ , భూక్యా విజయ్ నాయక్, శనిగరపు అనిత, రుద్రోజు మణింద్రనాథ్, అన్నా విజయ, చింత రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే

హసన్‌పర్తి : ప్రభుత్వ పథకాలు నిరంతరం జరిగే ప్రక్రియ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతుభరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు అర్హులను గుర్తించుటకు బుధవారం హసన్ పర్తి మండలం పెంబర్తి, బైరాన్ పల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రేషన్‌కార్డుల జారీఅనేది నిరంతర ప్రక్రియన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశం, తహసీల్దార్ ప్రసాద్, సీఐ చేరాలు, ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి,ఎంఐఓ రవీందర్,ఏవో అనురాధ, ఏపీవో విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, జోర్క పూల,పంచాయతీ కార్యదర్శులు,పెంబర్తి కారోబార్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

దామెర : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి అన్నారు. బుధవారం దమ్మన్నపేట నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తెల్ల రేషన్ కార్డులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న పథకాలు అర్హత కలిగిన అందరికీ అందుతాయని అన్నారు. రెండవ రోజు మండలంలో దామెర, తక్కలపాడు, దమ్మన్నపేట, వెంకటాపూర్ గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించి అర్హత కలిగిన వారి పేర్లను గ్రామ సభలో చదివి వినిపించారు ఆర్హత కలిగి లిస్టులో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

ఈ కార్యక్రమంలో దమ్మన్నపేటలోసొప్పరి రాజేష్, దుబాసి రాజేందర్, గంకిడి బుచ్చిరెడ్డి, కారోబార్‌రాజు, గ్రామప్రజలు పాల్గొన్నారు. తక్కల్లపాడులో డి ఎల్‌పిఓ షర్ఫుద్దీన్, స్పెషల్ ఆఫీసర్ సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మణిదీప్, ఏఈఓ సోనీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేస్తుందని లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు ఉంటే అధికారుల దష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారి డాక్టర్ ధర్మనాయక్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను గ్రామ పంచాయతీలో ప్రచురించడమైనది. అలాగే ఎక్కడైతే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు జాబితాలో రానివారు దరఖాస్తు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయకుమార్, ఏఈఓ, స్టెల్లా, టిఏ శ్రీధర్, పంచాయతీ సెక్రటరీ సజన, జూనియర్ అసిస్టెంట్ సతీష్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టా భూములకు రైతు భరోసా వచ్చేలా చేస్తాం

శాయంపేట : వ్యవసాయ యోగ్యమైన పట్టా భూమలకు రైతు భరోసా వచ్చేలా చేస్తామని తహసిల్దార్ సత్యనారాయణ రావు అన్నారు. ఈ నెల 26న అమలు చేయనున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం మండలంలోని మైలారం కోగంపల్లి. ఆరెపల్లి గట్లకానివర్తి, హుస్సేన్పల్లి. కొత్తగట్టు సింగారం గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించగా మైలారం గ్రామంలోని నిర్వహించిన గ్రామసభలో తహసిల్దార్ సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26న అమలు చేయనున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయాభరోసా, రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. వ్యసాయ భూములను నాలా క్రింద మార్చి గృహనిర్మాణాలు చేసుకున్న భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనగాం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న నాలుగు పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడానికి మండలంలోని పెరుమాండ్ల గూడెం , పంథిని గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తసిల్దార్ విక్రమ్‌కుమార్, ప్రత్యేక అధికారి పులి వెంకటేశ్వర్లు ఆర్ఐ మల్లయ్య, ఏవో సిహెచ్. సునీల్ కుమార్, ఏఈవో సువర్ణ, గ్రామ కార్యదర్శి రాజు నాయక్, కారోబార్ పిడుగురాజు, రాయపురం సాంబయ్య, సమ్మెట మహేష్ గౌడ్, బీరం మౌనిక దేవేందర్‌రెడ్డి, మదూరి మల్లేశం, జన్ను బిక్షపతి, బండి రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం జనవరి 23, 2025


సిబ్బంది సమయ పాలన పాటించాలి : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని డీఎంహెచ్ఓ మధుసూదన్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని ఉపకేంద్రాల యొక్క పనితీరును తెలుసుకొని టార్గెట్స్ ఎలా ఉన్నాయని వైద్యాధికారిణి అడిగి తెలుసుకున్నారు. ఇస్సిపేట సబ్ సెంటర్‌లోని రికార్డ్స్ తనిఖీ చేసిన సబ్ సెంటర్ కు వచ్చిన పేషెంట్‌ను చూసి పరిశీలించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. హాస్పిటల్ కు వచ్చిన ప్రతి ఒక్కరికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాణి, డాక్టర్ నవత, సూపర్వైజర్ సునీత,జమున, స్టాఫ్ నర్స్ సరిత, కల్పన వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

బుర్ర రామస్వామిగౌడ్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

స్వఛరేదసామాజికసేవా తత్పరుడు, ఆధ్యాత్మిక అయ్యప్పదీక్ష ఆదిగురుస్వామి బుర్రరామస్వామి స్వామిజీని అరుదైన గౌరవ డాక్టరేట్ వరించింది. భూపాలపల్లికి చెందిన ఆధ్యాత్మికసేవకుడు రామస్వామి నాలుగు దశబ్దాలకు మించి నిత్యస్త్ర ధర్మశాస్త్ర సేవలోతరిస్తున్నాడు. హైదరాబాద్ లోని కెసిఆర్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమి ఆయనను గుర్తించింది. అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతులమీదుగా వచ్చే ఫిబ్రవరి 1న రామస్వామిగౌడ్‌కు పురస్కారాన్ని అందజేయనున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12, 13, 14వ వార్డుల తో పాటు భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో జరిగిన గ్రామ సభలకు ఆయన హాజరై మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించేనుందన్నారు. ప్రజా పాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతోపాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేసినట్టు తెలిపారు. లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేస్తారని అన్నారు. మున్సిపల్ వార్డు , గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేరు లేని అర్హులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, స్పెషల్ అధికారి సిద్ధార్థ, భూపాలపల్లి ఆర్డీవో రవి, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ రామస్వామి, మున్సిపల్ రెవెన్యూ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



పేదలకు అందే విధంగా చూడాలి

గణపురం : సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా చూడాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో గ్రామ సభల పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీ చేయనుంన్నారు. ఈ నెల 16 నుండి 20వ తేది వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని, ఆ జాబితాను ఫైనల్ చేసేందుకు ప్రజల అభిప్రాయా సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో గ్రామస్తులను, ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. ఏటా నియోజకవర్గానికి 3500 ఇళ్ళు ఇస్తున్నామని, ఇలా రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఏవో ఐలయ్య, పంచాయతీ కార్యదర్శి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల గ్రామ సభలలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. బుధవారం టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు అభివృద్ధి ఫలాలు

అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలంలోని పిడిసిల్లగ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు. స్పెషల్ ఆఫీసర్ సునీత, తహశీల్దార్ సునీత, ఎంపిడిఓ హుస్సేన్,ఏ ఓ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనరసింహా రెడ్డి, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ రఫీ,మండల పార్టీ అధ్యక్షుడు కుమార స్వామి, నాయకులు లింగారావు, రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

రేగొండ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వ క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగు పథకాలు కూడా ఈ నెలాఖరి వరకు అందే విధంగా చూస్తామన్నారు. ఉగాది నుంచి సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రగల్భాలు పలికిందని, ఎక్కడా అమలు చేసిన దాఖలాలు లేవని అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి పబ్బం గడిపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిందన్నారు. రానున్న రోజుల్లో భూపాలపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్వేతారావు, మండల స్పెషల్ అధికారి సునీల్, మండల వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకయాల నరసయ్య, మాజీ ఎంపీటీసీ కేశిరెడ్డి ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణరెడ్డి, నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, పున్నం రవి, ముల్కనూరి బిక్షపతి, కొలేపాక సాంబయ్య, మైస బిక్షపతి, మేకల బిక్షపతి, బ్రహ్మం, తది తరులు పాల్గొన్నారు.

వ్యాధినిరోధక టీకాలు సకాలంలో ఇప్పించాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు



నవతెలంగాణ - ములుగు

పిల్లలకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ ఉప కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఒకరోజు ముందస్తు వ్యాధి నిరోధక టీకాలు తీసుకునె పిల్లల బెన్ఫిషరీ లిస్టును తయారు చేసుకొని పిల్లలను టీకాలు ఇచ్చే కేంద్రానికి తీ సుకురావాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. జాతీయ టీబీ నియంత్రణ కార్య క్రమం, లెప్రసీ కార్యక్రమ అమలు తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులను వాడేటట్టు చూడాలని అన్నారు. ఇం టింటి సందర్శన చేపట్టి లెప్రసీ బాధితులను వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబి, కీటక జనిత లేప్రసీ నిరోధక ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంగ్ల ఒలింపియాడ్, ఆంగ్ల భాషా ప్రతిభా పాటవ పోటీల విజేతలకు బహుమతులు

జిల్లా కామన్ పరీక్షల నియంత్రణ అధికారి ఇనుగాల సూర్యనారాయణ



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగులో ఇంగ్లీష్ భాషా ఉపాధ్యాయుల అసోసియేషన్(ఎల్టా), ములుగు, భరత స్వచ్ఛంద సేవా ఆధ్వర్యంలో బుధవారం వివిధ మండలాల్లో ఆంగ్ల ఒలింపియాడ్, ఆంగ్ల భాషా ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఒలింపియాడ్,ఆంగ్ల వ్యాస రచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ములుగు జిల్లా కామన్ పరీక్షల నియంత్రణ అధికారి ఇనుగాల సూర్యనారాయణ బహు మతులు, అభినందన ప్రశంసాపత్రాలు అందజేశారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రతిభచాటి జిల్లా పేరును నిలబెట్టాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పదవీ విరమణ చేయనున్న కె అశోక్(స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ దేవ గిరి పట్నం)ను ములుగు జిల్లా ఆంగ్ల ఉపాధ్యాయ అసోసియేషన్ అధ్యక్షులు బి శ్యామ్ సుందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిత, ఆర్గనైజర్ శంకరయ్య, తదితర ఉ పాధ్యాయులు సన్మానించారు.

దరఖాస్తులను పోర్టల్‌లో నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు, ఎంపిడిఓలతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 26వ తేది నుండి అమలు చేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల వంటి పథకాలకు సంబంధించి అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో ఈ నెల 21 నుండి 24 వరకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. దరఖాస్తుదారుల జాబితాలో లేని ప్రజల నుండి దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఆయా దరఖాస్తులను ఏరోజుకారోజు పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రశాంతంగా గ్రామ సభలు నడుస్తున్నాయని, ప్రజల సహకారం అందిస్తున్నారని అభినందించారు. ప్రతి రోజు 4 గంటల వరకు గ్రామసభల నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రేపటి గ్రామ సభల గురించి ముందు రోజే ఆయా గ్రామాలు, మున్సిపల్ విస్త తంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-వెంకటాపురం

ఈనెల 25 నుంచి 28వ తేదీవరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహిం చనున్న సీపీఐ(ఎం) 4గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీ ఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు కోరారు. బుధవారం స్థానిక ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ ఆవరణలో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహాస భలలో చర్చించనున్నట్లు తెలిపారు. పేదలపై భారాలు మోపడమే కాకుండా మతోన్మాద భావజాలాన్ని పెంపొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మతోన్మాద సమస్యపై పరిష్కారానికి లోతైన చర్చలు ఈ మహాసభలో జరుపుతామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీములు అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేస్తుందన్నారు. రెండు రోజులుగా జరుగుతున్న గ్రామసభలలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు కనిపించడం లేదని, గ్రామసభల వద్ద ప్రజలే ఆందోళనకు దిగుతున్నారని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు సీపీఐ(ఎం) అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, బ ందాకరత్, విజయ్ రాఘవన్ హాజరవుతారని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, తోట నాగేశ్వరరావు, సాధనపల్లి దేవి బొగటా సాంబి, బొగటా విజయకుమార్, ఆనందు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిల చిట్టిబాబు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సంబంధిత పోస్టర్ ఆవిష్కరించి మల్లారెడ్డి మాట్లాడారు. ఈనెల 25 నుండి 28 వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి నగరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు కూలీలు, నిరుద్యోగులు, పేదలు అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలుతరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, తీగల ఆగిరెడ్డి, పసర గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు, మండల కమిటీ సభ్యులు ముమ్మడి ఉపేంద్రచారి, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, గ్రామ నాయకులు చిన్నపల్లి అశోక్, పాసికంటి గణేష్. సామ మహేష్ కడారి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవంకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై బుధవారం అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. వివిధ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసాపత్రాలు అందించడానికి 23 వరకు జాభితా ఇవ్వాలని సూచించారు. ప్రోటోకాల్ పాటిస్తూ అతిధులు కూర్చోడానికి అనువుగా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. స్టేజ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను అంబేద్కర్ స్టేడియంలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలన్నారు. మైదానంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, డీఈఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మొయినుద్దీన్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బంధు సాయిలు

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ కేంద్రం ట్రాన్స్-కోలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బందు సాయిలు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో తెలంగాణ విద్యుత్ అర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ కేటీపీపీ జేఏసీ చైర్మన్ కన్వీనర్ అల్లం ఓదెలు, బీరెల్లి రాజు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 3వరోజు కు చేరుకున్నాయి. బందు సాయిలు సంఘీభావం తెలిపి మాట్లాడారు. నేటి ప్రభుత్వం గతంలో పాదయాత్రల సందర్భంగా పర్మినెంట్ చేస్తామని చెప్పి నేడు స్పందన లేదన్నారు. విద్యుత్ శాఖ లో సుమారు 20,000 మంది అర్టిజన్ కార్మికులున్నారని, వారిని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఒకే సంస్థ ఒకే సర్వీస్ రూల్స్ ఉండాలని అన్నారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్ నాయకులు, టీయూఈఈయూ/సీఐటీయూ జెన్ కో సెక్రటరీ చిలువేరు మల్లయ్య, రిజినల్ జేఏసీ కోశాధికారి మణి, కోల శ్యాం, నాయకులు వొన పాకల సంపత్, నరసింహ రాజు, దీక్ష లో కూర్చున్న వారు ఎస్ ఓదెలు, పి. శ్రీపాల్, డి రాజేందర్, కె అశోక్, డి లింగయ్య, చందూర్, మహబూబ్ పాషా, రామకృష్ణ, ప్రశాంత్ సంపత్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవ రోజు కొనసాగుతోంది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సర్కిల్ కార్యా లయం ముందు మూడవరోజు దీక్షలో ఆర్టిజన్ కార్మికులు వడ్డేపల్లి రాజు,గాదె సుమన్, చందు, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణమూర్తి, రఘునందన్, సాంబ శివ, సుమారు 15మంది ఆర్టిజన్ కార్మికులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని కోరారు.



రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి సంధానీ
- భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధానీ, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్‌రావు అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీసు, రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేత్కర్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మానవహారం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్ష యాభై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని అన్నారు. మర్డర్ కేసుల కంటే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉందని అన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. వాహనం నడిపేట ప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని,మద్యం తాగి వాహనం నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఏఎమ్‌విఐ సుందర్‌లాల్, శ్రీనివాస్, శిక్షణ ఎస్సై గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో స్వశక్తి కరణ శిక్షణ

హాజరైన జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర



నవతెలంగాణ -తాడ్వాయి

రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి నాయకుల స్వశక్తి కరణ శిక్షణ కార్యక్రమం మండలానికి(తాడ్వాయి) చెందిన 22 గ్రామాల ఆదివాసీ (కోయ) కమ్యూనిటీ గ్రామస్థాయి ఆదివాసీ నాయకులకు శిక్షణ కార్యక్రమం రెండు రోజుల నుండి నిర్వహిస్తున్నారు. గ్రామస్థాయి నాయకులు వారి వారి గ్రామాలకు సంబంధించిన సమస్యలను, వారి వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల ద ష్టికి తీసుకెళ్లారు. చివరి ముగింపు రోజున ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీల ఎలాంటి సమస్యలైనా ప్రభుత్వం ద ష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని క షి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు, డీఎంహెచ్ఓ గోపాల్‌రావు, ఆర్డిటి డైరెక్టర్లు నిరంజన్, సరస్వతి టీం లీడర్లు సంజీవ్, సుబ్రహ్మణ్యం, ట్రైనర్లు నరసింహ, ధనలక్ష్మి, రమేశ్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : ఎస్సై



నవతెలంగాణ -తాడ్వాయి

మద్యం సేవించి, వాహనాలు నడపొద్దు అని ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనను అధిక్రమించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొట్లగూడెం, బుస్సాపూర్, గాంధీనగర్, పాపయ్యపల్లి, బాలాజీనగర్, రాంనగర్ గ్రామాల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమక్షంలో ప్రజా పాలన గ్రామ సభ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డి హాజరై అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని పదేండ్లు రాబందుల్లా ప్రజా ధనాన్ని దోచుకుని, దొరల అహంకారపూరిత చర్యలు, నైజాం పాలనను తలపించిన బీఆర్ఎస్‌ను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. వెను వెంటనే సచివాలయం ఎదురుగా ఉన్న కంచెను తొలగించి ప్రజా పాలనను తెలంగాణ రాష్ట్రంలో తెర లేపింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం నిజమైన అర్హులకు చేరాలని ఇంటింటి సర్వే నిర్వహించారని అన్నారు. జనాభా దామాషా ప్రకారం పథకాలు అందేలా కుల ఘనన నిర్వహించిన మొట్ట మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 9 సోనియమ్మ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. గత సంవత్సరం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రూ.2లక్షల రైతు రుణ మాఫీ చేస్తూ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. సంవత్సర కాలంలోనే ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి ఇప్పటికే 53000 ఉద్యోగాలు భర్తీ చేసిందని అన్నారు. ఇంకా గ్రూప్స్, మెడికల్ సంబంధిత ఉద్యోగాలు భర్తీ చేస్తే ఇంకా ఇరవై వేల ఉద్యోగాలు వచ్చే నెల వరకు భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తు ఇచ్చిన కూడా పేరు రాకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎవరు ఆందోళన పడాల్సిన వకూడా అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామాల్లోని సంబంధిత అధికారులు, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు గీతా కార్మికుడు మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్రమాదవశాత్తు గీతాకార్మికుడు మ ృతి చెందిన సంఘటన మండలంలోని ఇస్సిపేట గ్రామంలో మంగళవారం జరిగింది.ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం ఇస్సిపేట గ్రామానికి చెందిన గాజుల మొగిలి (52) కుల వ ృత్తిలో భాగంగా రోజు వారి మాదిరిగానే మధ్యాహ్నం తాటి చెట్టు పైకి కల్లు గీయడానికి ఎక్కుతుండగా సగం వరకు ఎక్కగానే స్పృహ తప్పి కిందపడ్డాడు. అందు బాటులో ఉన్న అతని కొడుకు బత్తిని శ్రీధర్ గమనించి పరకాలకు హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా అప్పటికే చనిపోయాడని డాక్టర్ తెలిపారు.చెట్టు మీది నుండి పడటం వల్ల స్పృహ తప్పి తలకు, ఇతర శరీర అవయవాలకు బల మైన దెబ్బలు తగిలి చనిపోయాడని మృతుని భార్య గాజుల భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలి

ఎస్సై సతీష్, అదనపు పోగ్రాం అధికారి(ఈజీఎస్) సునీతగౌడ్



నవతెలంగాణ- ములుగు (వెంకటాపూర్)

కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలని స్థానిక ఎస్సై జక్కుల సతీష్, అద నపు పోగ్రాం అధికారి(ఈజీఎస్) ఏపీవో నాగోని సునీతగౌడ్ అన్నారు. బుధ వారం వెంకటాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం సొసైటీ అధ్యక్షుడు కోటగిరి సురేందర్‌గౌడ్ అధ్యక్షతన తాటివనంలో కల్లు గీత కార్మికసంఘం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొని ఎస్సై హాజరై మాట్లాడారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు పులి రమేష్‌గౌడ్, సంఘం మండల అధ్యక్షులు గునిగంటి శోభన్‌గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కులకోసం రాజకీ యాలకు అతీతంగా తమ సంఘం పోరాటం చేస్తుందన్నారు. గీత కార్మికునికి కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, టూ వీలర్ బైక్ ఇవ్వాలని, 50ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి వృత్తి పింఛన్ రూ.4000 ఇవ్వాలని అన్నారు. సం వత్సరం కాలంగా తాటిచెట్లపై నుండి పడిన బాధితుల తాడి కార్పొరేషన్ చెక్కు లు, ఎక్స్ గ్రేషియా చెక్కులు పెండింగ్ ఉన్నాయని, తక్షణమే విడుదల చేయాలని అన్నారు. మెడికల్ బోర్డు విధానం సులభతరం చేయాలన్నారు. జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రం లో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కృష్ణమూర్తి, మునిగాల బాబుగౌడ్, మండ రాజుగౌడ్, పోశాల వీర మల్లు గౌడ్, దేశిని రాజుగౌడ్, దొమ్మటి రాజసమ్మయ్యగౌడ్, మునిగాల రవీందర్ గౌడ్, మండ వెంకన్నగౌడ్, తడుక బిక్షపతిగౌడ్, గుర్రం సురేష్‌గౌడ్, బుర్ర సాంబయ్య గౌడ్, మునిగాల రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేదకు రేషన్‌కార్డు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

పాలకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో అర్హులైన ప్రతి పేదవానికి రేషన్‌కార్డుతో పాటు ఇందిరమ్మ ఇడ్లు రైతు భరోసా వ్యవసాయ కూలీలకు 12 వేలు అందివ్వడం జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామన్నగూడెంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పేదలకు మంజూరైన ఆహార భద్రత కార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీల పథకాలు అమలు చేయడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి అనుమానాలు వ్యక్తం చేయాల్సిన పనిలేదని అధికారులు మాత్రం సమన్వయం పాటిస్తూ అర్హులైన ప్రతి నిరుపేదలకు సంక్షేమపథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్థానిక ధర్మకంచ కాంగ్రెస్ పార్టీ 13వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున పేద ప్రజలకు సంక్షేమ పథకాలకు అందిస్తున్నందుకు బుధవారం జిల్లా పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, 13వ వార్డు పార్టీ అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం వార్డులో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు సభను ఉద్దేశించి ప్రభుత్వము ప్రజలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డ్ కౌన్సిలర్ గాదెపాక రామచందర్, 30వ వార్డు కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోట్ల నరసింగరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జాలిగం పరుశరాములు, దుస్సా నరేష్ , ఉప్పారి మమత, కొడిశాల సరిత, 16వ వార్డు అధ్యక్షులు గాదెపాక ప్రసాద్, 30వ అధ్యక్షులు మంతపురి ప్రకాష్,నాయకులుఉడుగుల నర్సింగరావు, గండి దేవయ్య, తిప్పారపు రామచందర్, ఉప్పలయ్య, వంగపల్లి శ్యామ్, తిప్పారపు అనిల్, తోట జాన్, తోట సునీల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక

గ్రామసభల్లో అధికారులను నిలదీసిన గ్రామస్తులు



నవతెలంగాణ-పాలకుర్తి

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని గ్రామసభల్లో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా బుధవారం మండలంలోని దర్దేపల్లి సిరీస్ అన్నగూడెం నరసింహాపరం బమ్మెర, ఈరవెన్ను, మంచుప్పుల, తిరుమలగిరి, మల్లంపల్లి, విసునూరు గ్రామాల్లో రెండవ రోజు జరిగిన గ్రామసభల్లో అధికారులు లబ్ధిదారుల జాబితాను చదవడంతో గ్రామస్తుల్లో అసంతృప్తి నెలకొంది. అర్హులకు కాకుండా అనర్హులకు ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించారని ఆయా గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి వసంత, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు మాట్లాడుతూ లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తామని తెలిపారు. అనర్హులను గుర్తించి జాబితాల నుండి తొలగిస్తామని గ్రామ సభల్లో ఆయా గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామసభ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు ఇమ్మడి ప్రకాష్, ఎర్రబెల్లి రాఘవరావు, బక్క పుల్లయ్య, ప్రత్యేక అధికారులు వేణుగోపాల్ రెడ్డి, సంధ్య ప్రశాంతి, డాక్టర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పట్టణంలో నెహ్రూ పార్కు 24వ వార్డుకు చెందిన గుండేటి అన్నపూర్ణ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ ఆపరేషన్ కొరకు వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చు కాగా ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ దృష్టికితీసుకెళ్లగా ఆయన బుధవారం సీఎంఆర్‌ఎఫ్ నిధుల నుండి రూ.2.25 లక్షల ఎల్‌ఓసి అందజేశారు. అలాగే తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన కే.సంధ్య కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముత్యాల చందర్, మాజీ కౌన్సిలర్ రామ్ దయాకర్, నాయకులు కొన్ని మహేందర్ రెడ్డి, దూడల సిద్ధయ్య గౌడ్, చిలువేరు సంపత్, తొట్టె నరేందర్, డిసిసి అధికార ప్రతినిధి వేముల మల్లేష్, శ్రీనివాస్ యాదవ్, బైరగోని చంద్రం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామ ప్రజా పాలన సభలు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గ్రామాలలో ఈనెల 21 నుంచి 24 వరకు జరగనున్న గ్రామ ప్రజా పాలన సదస్సుల్లో గందరగోళం నెలకొంటుంది. గత డిసెంబర్‌లో జరిగిన ప్రజా పాలనలో రేషన్‌కార్డులకు, ఇళ్లనిర్మాణానికి దరఖాస్తులు అందించామని ఇప్పుడు దరఖాస్తులు ఎందుకని జనం నిలదీస్తున్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భూమి లేని పేదలకు సంవత్సరానికి 12000 ఇస్తానన్న స్కీములో, సంవత్సరములో 20 రోజులు ఉపాధిహామీ పనిచేసిన వారికే ఇస్తామంటున్న ప్రభుత్వం. ప్రజలను గందరగోళం పరచడానికి ఈ సభలని జనం వాపోతున్నారు. బుధవారం నాడు మండలంలోని తిరుమలగిరి గ్రామసభలో డిఆర్‌డిఓ పిడి వసంత, డిఈఈ ఆర్డబ్ల్యూఎస్ కే.సంధ్య, ఎంపీడీవో ఎ.రాములు, ఏఈఓ కీర్తి, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్త ఉపేంద్ర, రైతులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ భూస్థాపితం ఖాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో ఆదరణ చూడలేక బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని,ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదు అన్నారు. పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేకపోయారు.

రాకేష్‌కు కరాటేలో బ్లాక్ బెల్ట్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల రాకేష్ కరాటే కుంగు ఫూలో బ్లాక్‌బెల్టు సాధించారు. ఈమేరకు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల అక్కంపేటలో జరిగిన కుంగు ఫు బ్లాక్ బెల్ట్ పోటీల్లో ప్రథమ స్థాయికి నిలిచి, లెజెండరీ గ్రాండ్ మాస్టర్ పి. వీరాచారి చేతులమీదుగా కుంగు ఫు బ్లాక్ బెల్టు బహుమతి అందుకున్నట్లు పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ : డీపీవో స్వరూప

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ గా కొనసాగుతుందని జిల్లా పంచాయతీ అధికారి, ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి స్వరూప రాణి అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు, చిల్పూర్, రఘునాథపల్లి మండలాల్లో పలు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. స్టేషన్ ఘనపూర్ గ్రామపంచాయితీ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, ఇతర అధికారులతో కలిసి డీపీఓ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 26 వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి అధికారులు ప్రజలకు వివరించారు. ఈ పథకాల క్రింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించడం జరిగిందన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తులు తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని భరోసా కల్పించారు. వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభల్లో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, మండల ప్రత్యేక అధికారులు, స్థానిక అధికారులు, ప్రజలు, పాల్గొన్నారు.

విద్యార్థులు, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు : ఎమ్మెల్యే

- డ్రగ్స్ రహిత పాలకుర్తిగా తీర్చిదిద్దాలి



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థుల భవిష్యత్తుతో పాటు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ మహమ్మరిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా గుర్తించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని అన్నారు. డ్రగ్స్ వాడకం చెడును ప్రోత్సహిస్తుందని తెలిపారు. డ్రగ్స్ మహమ్మరిని అంతమొందించాలనే కత నిశ్చయంతో సీఎం రేవంత్ రెడ్డి ఉక్కు పాదం మోపేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. చిన్నచిన్న దుకాణాల్లో, టీ కొట్టుల్లో గంజాయి సరఫరా అవుతుందనే ఆరోపణలు ఉన్నాయని, గంజాయిని సరఫరా చేసే ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదని స్పష్టం చేశారు. పోలీసు దాడులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. డ్రగ్స్ రహిత పాలకుర్తి గా తీర్చిదిద్ది రాష్ట్రానికి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని నిలపాలని ప్రజలకు సూచించారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని విద్యార్థిని, విద్యార్థులతో, యువకులతో, ప్రజలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.

డ్రగ్స్ డీలర్ల భరతం పట్టాలి : ఝాన్సీ రెడ్డి

డ్రగ్స్ డీలర్ల భరతం పట్టి, నివారణ చర్యలు చేపట్టినప్పుడే దేశ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు. డ్రగ్స్ భారతదేశంలో వాడే సాంప్రదాయం లేదని తెలిపారు. మంచి అలవాట్లు ఉన్న భారతదేశంలో డ్రగ్స్ వ్యాపించడంతో యువత మాదకద్రవ్యాల మత్తులో కూరుకుపోయిందని తెలిపారు. డ్రగ్స్ వాడకం ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. డ్రగ్స్ నివారణకు ప్రజలందరూ భాగస్వాములైతేనే డ్రగ్స్ మహమ్మారిని అంతమొందిస్తామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నివారణకు చేపట్టే చర్యల్లో అందరూ మద్దతు తెలపాలని సూచించారు.

యువత సన్మార్గంలో పయనించాలి : నార్కోటిక్ డీఎస్పి సైదులు

డ్రగ్స్ మహమ్మరిని నివారించినప్పుడే యువత సన్మార్గంలో పయనిస్తుందని నార్కోటిక్ డీఎస్పి సైదులు సూచించారు. డ్రగ్స్ వాడకం వల్ల వేలాది కుటుంబాలు వీధిన పడ్డాయని తెలిపారు. డ్రగ్స్ ను ఎవరు వాడిన 1908 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల చైర్మన్‌లు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, లావుడియా మంజుల భాస్కర్‌నాయక్, నల్ల అందాలు శ్రీరామ్, ఎంఈవో పోతుగంటి నర్సయ్య, సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ సంతోష్‌రెడ్డి, చక్రాల రఘు, మాదాసు హరీష్ గౌడ్, కొడకండ్ల ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి, వీరమనేని యాకాంతరావు, మొలుగూరి యాకయ్య గౌడ్, ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం.లింగారెడ్డి, చింత రాజు, గోనె మహేందర్ రెడ్డి, జలగం కుమార్, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) ఆఫీసులో పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్లుఆవిష్కరించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచినా ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందని అసంఘటిత కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. వత్తిదారుల సమస్యల ఊబిలో కూరుకుపోయాయన్నారు. అన్నిరంగాల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీల అనే వాగ్దానం ఇప్పటికీ నెరవేర్చడంలో లోపం జరిగిందన్నారు. గ్రామసభల్లో ఇప్పటికీ అర్హులని గతంలో తేల్చారని వీరితో పాటు ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హుల అందరిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. వారికే ఈ ఆరు గ్యారెంటీలు అమలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పనిచేయాలన్నారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య, మైలారం వెంకటేశ్వర్లు, సాగ యాదగిరి, పొదల లవకుమార్, కడారి ఆంజనేయు లు, కుమ్మరి కుంట్ల దాసు, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థుల చదువు ఆరోగ్యం పట్ల సంబంధిత అధికారులు శ్రద్ధ వహించాలని ఐఏఎస్ అధికారి కే.నిఖిల అన్నారు. బాలికల వసతి గృహాల్లో మహిళా ఐఏఎస్ అధికారులు నిద్ర చేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యం లో మంగళవారం రాత్రి జనగాం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని ల్యాబ్‌లను, గార్డెన్, కిచెన్ గార్డెన్, క్లాస్ రూమ్లు, డార్మెటరీ లను పరిశీలించి విద్యార్థులను కెరియర్ గురించి,భోజనం, వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఎమినిటీస్ సూట్ కేస్, బెడ్డింగ్ మెటీరియల్స్, యూనిఫాం షూస్ స్పోర్ట్స్,డ్రెస్ ట్రాక్, సూట్ బుక్స్ కాస్మెటిక్స్ చార్జెస్,ప్లేట్స్, గ్లాస్‌బౌల్, స్పూన్లను ,మెస్,డైనింగ్ హాల్ నిర్వహణ,మెనూ డిస్ప్లేను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు చికెన్ మటన్, కోడిగుడ్లు, పండ్లు, స్నాక్స్ ఇస్తున్నారా అని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో ముచ్చటించారు. లైబ్రరీ,ఆర్వో ప్లాంట్,స్టోర్ రూమ్, వెల్నెస్ సెంటర్లను, కెఫిన్ టెక్ సి, ఎస్ఆర్ ఫండింగ్ సహకారంతో కళాశాలకు స్మార్ట్ బోర్డ్ ,ప్రొజెక్టర్స్, ఏసీలు కంప్యూటర్ ల్యాబ్ రీనోవేషన్‌లో భాగంగా 30అదనపు కంప్యూటర్లు విద్యార్థులకు స్టడీ చేర్లు, టేబుల్స్, ఆర్వో ప్లాంట్ ఇతర ఫర్నిచర్ తెప్పించినందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సంధ్యారాణిని అభినందించారు.

పిసిఒడి, థైరాయిడ్ వంటి వాటిపై అవగాహన కల్పించాలని, పిల్లల ఆరోగ్యం కోసం యోగ, మెడిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కళాశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ,వెల్ క్వాలిఫైడ్, సఫీషియెంట్ ఫ్యాకల్టీ ఉన్నందున విద్యార్థుల అడ్మిషన్స్ పై శ్రద్ధ పెట్టాలని, టీజీపీఎస్సీ, యూపీఎస్సీ కోసం సిద్ధం చేయాలని ఫ్యాకల్టీ సూచించి బుధవారం ఉదయం తిరిగి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, హాస్టల్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు దోహదం

నవతెలంగాణ-లింగాలఘనపురం

విద్యార్థుల మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని పీవీఆర్ చైర్‌పర్సన్ శ్రీలతరెడ్డి, కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి లు అన్నారు. మండలంలోని వనపర్తి లో పివిఆర్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలను బుధవారం ప్రారంభించి క్రీడల ప్రాముఖ్య తను వివరించారు. ప్రతీ విద్యార్థి క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. లక్ష్య సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని సూచించారు.



అసంపూర్తి రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడు ?



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారం రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పాలకుర్తి మండలలోని చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి ఏళ్ళు గడుస్తున్నా నేటికీ అసంపూర్తిగానే మిగిలాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) ప్రతినిధుల బందం పాలకుర్తి మండలంలోని చెన్నూర్ రిజర్వాయర్ ను సందర్శించి నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కొంత నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతోనే పబ్బం గడుపుతోందని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా అనేక బహిరంగ సభలో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేసి పాలకుర్తి ప్రాంతాన్ని సశ్యశ్యామలం చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే చెప్పారని గుర్తు చేశారు. రిజర్వాయర్ల నిర్మాణం పనులు నత్తనడక నడవడానికి కారణం పాలకుల నిర్లక్ష్యమే అని విమర్శించారు. రైతాంగానికి సాగునీరు ప్రజలకు తాగునీరు కోసం అని రిజర్వాయర్ల నిర్మాణము చేపట్టి నా ప్రభుత్వం కాంట్రాక్టర్లను బదిలీ చేస్తూ రిజర్వాయర్ల నిర్మాణమును ఓట్ల రాజకీయంగా మార్చుతూ గత ప్రభుత్వం కొన సాగిందని తెలిపారు. పనులకు నాసిరకం ఇసుక వాడుతున్నారని రిజర్వాయర్ లోకి నిండుగా నీరు వచ్చిన సందర్భంలో కొట్టుకపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే వర్షాకాలం నాటికి రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుటకు కషి చేయాలని అన్నారు. రిజర్వాయర్ లోపల ముళ్ళకంప, రాతి గుండ్ల తో నిండి వుంది. ప్రస్తుతం చెరువులో వర్షానికి వచ్చిన నీరు తప్ప ప్రాజెక్టు నుండి వచ్చినది లేదు. వెంటనే రిజర్వాయర్ నిర్మాణం పనులు చేపట్టక పోయినట్లయితే స్థానిక రైతులందరినీ సమీకరించి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి, నాగయ్య, ఏదునూరి మదార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం ఋణాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దివ్యాంగుల, వయోవద్దుల సంక్షేమశాఖ, తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనోమికాల్ రీహాబిలిటేషన్ స్కీం) కింద జిల్లలో గల దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం కొరకు ఋణాలను మంజూరు చేస్తున్నట్లు జిల్లాసంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ బుధవారం తెలిపారు. జనగామ జిల్లాకు 12 మండలాలు, 1 మునిసిపాలి టీకి గాను బ్యాంకుతో సంబంధం లేకుండా 100శాతం రాయితీతో రూ.50వేలు చొప్పున 13యూనిట్లు మంజూరు చేసారని, మంజూరీ నిమిత్తం అర్హులైన దివ్యాంగులను **tgobmms.cgg.gov.in** వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 2 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మెడికల్ బోర్డ్ చేత పర్సనల్ విత్ డిసిబిలిటీగా ధృవీకరించబడిన వ్యక్తి, 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండి కుటుంబం వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణప్రాంతాల్లో రూ.2.00 లక్షలు మించకూడదని, అభ్యర్థులు వికలాంగుల సంక్షేమ శాఖ లేదా మరే ఇతర విభాగం లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గత ఐదేళ్లలో సబ్సిడీని పొందకూడదని, 5 సంవత్సరాల్లో ఒకఇంటిపట్టు ఒకే స్వయం ఉపాధి పథకానికి పరిమితం అవుతుందని, ఈ పథకాన్ని పొందే లబ్ధిదారులు తరువాతి ఐదేళ్లకు ఎటువంటి పథకం కింద ఎటువంటి ప్రయోజనం పొందటానికి అర్హులు కాదని, సాంకేతిక అర్హతలు, అనుభవం ఉన్న అభ్యర్థులు కార్యాచరణకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని తెలిపారు.

ఛాంపియన్ ట్రోఫిలో కార్మెల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-పాలకుర్తి

11వ కార్మెల్ ఛాంపియన్ ట్రోపి ఇంటర్ స్కూల్ క్రీడల్లో కార్మెల్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభను కనపరిచారని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ లిజ్ డెత్ తెలిపారు. బుధవారం లిజ్‌బెత్ మాట్లాడుతూ కార్మెల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ మరియ అగస్టీన్ ఆధ్వర్యంలో ఈనెల 10, 11 తేదీలలో మంచిర్యాల గుడి పేటలో నిర్వహించిన 11వ ఇంటర్ స్కూల్ కార్మెల్ మీట్ లో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, త్రో బాల్, అథ్లెటిక్స్, పోటీలలో కార్మెల్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. కార్మెల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడు కార్మెల్ పాఠశాలల్లో పాలకుర్తి కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను కనబరిచి ఛాంపియన్ సాధించడం పట్ల సొసైటీ అధ్యక్షురాలు మరియ ఆగస్టీన్ విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మెర్లిట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్లు శ్రీనివాస్, రాణాప్రతాప్, తిరుమల్ రావు , సంధ్యారాణి, జ్యోత్స్న, జగదాంబ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ

నవతెలంగాణ-జఫర్‌గడ్



బుధవారం మండల కేంద్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి గుట్టచుట్టూ స్వాతి నక్షత్రంలో భక్తులు పెద్ద సంఖ్యలో గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 9 గంటలకు లక్ష్మీనరసింహస్వామి గుట్ట సన్నిధిలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు పూజ నిర్వహించి అక్కడినుండి లక్ష్మి నరసింహ స్వామి గుట్ట చుట్టూ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని చేపట్టారు గత ఆరునెలల నుండి భక్తులు ఇట్టి కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అనంతరంభక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య నాయకులు గందె సోమన్నబోనగిరి శ్రవణ్ , హరిశంకర్, రమేష్, నాగరాజు, సంతోష్, వెంకన్న, అనిల్, పూర్ణచందర్, ప్రశాంత్, సుధీర్, వేణు, వెంకటేశ్వర్లు, సాయి పాల్గొన్నారు.

కడియంను విమర్శించే స్థాయి లేదు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కడియంను విమర్శించే స్థాయి నీకుందా..? మనోజ్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ చిల్పూర్ మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్ ధ్వజమెత్తారు. బుధవారం మండలంలోని చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు మనోజ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, గడ్డమీది వెంకటస్వామి, తాళ్ళపల్లి రాజ్ కుమార్, సంపత్, సమ్మయ్య, షకీల్,సునీల్, ఇల్లందుల యాదగిరి, చిల్పూర్ గుట్ట డైరెక్టర్ రత్నాకర్ రెడ్డి, రమేష్, మండల యూత్ అధ్యక్షులు ఇసురం క్రిష్ణ, ఇల్లందుల హరిబాబులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంతోపాటు పడమటి కేశ్వపూర్‌లోగ్రామ సభలు నిర్వహించారు. అర్హులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్తరేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకోసం గ్రామ సభలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు నరసింహచారి, నరేష్, నాయకులు గిద్దెల రమేష్, చల్లా సంతోష్ రెడ్డి, జంగిటి విద్యానాథ్, నూకల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మండలంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం:
ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి బుధవారం మండలంలో ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల, ఉపాధ్యాయులను, అధ్యాపకులను కలిసి తనను గెలిపించాల్సిందిగా కోరారు. గతంలో ఉపాధ్యాయ, అధ్యాపకులు కొన్ని ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వారి విశ్వాసాన్ని నిలుపుకునే విధంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని తెలిపారు. తిరిగి మార్చిలో జరిగే ఎన్నికల్లో ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తిరిగి గెలిపించాలని కోరారు. మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.యాకూబ్, జిల్లా కార్యదర్శి జి.భద్రునాయక్, మండల అధ్యక్షులు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రసాభాసగా సమావేశాలు

- దరఖాస్తుల కోసం జిరాక్స్ సెంటర్‌కు పరుగులు

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ వార్డు సమావేశాలు మొక్కుబడిగా సాగుతున్నాయి. బుధవారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 2, 6, 9, 14 వార్డుల్లో సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో కనీస వసతులు కల్పించలేదని, దరఖాస్తు ఫారాలు కూడా లబ్దిదారులనే జిరాక్స్ తీసుకోమని అధికారులు చెబుతున్నారని ప్రజలు ఆరోపించారు. కొన్ని కుర్చీలు వేసి అవి సరిపోకపోవడంతో గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని, కనీసం తాగునీటి వసతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమగోడు వినేనాథుడే లేడని మొక్కుబడిగా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై వెళుతున్నారని, అంతా గందరగోళ పరిస్థితి నెలకొని ఉందన్నారు. 6వ వార్డులో జరిగిన సమావేశంలో లబ్దిదారులకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. అసలైన లబ్దిదారులను ఎంపిక చేయడం లేదని ఇదేమిటని అడిగితే సమాధానం చెప్పకుండా వెళుతున్నారని లబ్దిదారులు ఆరోపించారు. సమావేశాలకు వచ్చే ప్రజలకు అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ అధికారులు మొక్కుబడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తి విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు. ఈసమావేశాల్లో మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్, ప్రజా ప్రతినిధులు, ఆయా అవార్డు కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ ...

- తహసీల్దార్ డి.సైదులు

నవతెలంగాణ-మరిపెడ



అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయడం నిరంతర ప్రక్రియ అని దానికోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల తహసిల్దార్ డి.సైదులు అన్నారు. బుధవారం మరిపెడ మండలంలో వీరారం, ఎల్లంపేట, ఆనేపురం, బీచరాజు పల్లి, గాలివారి గూడెం, ఎడ్జెర్ల, కోటియాతండా, అజ్మీర తండా, వాల్యా తండా, స్టేజి తండా, ఎల్లారిగూడెం, అమతండా, గ్రామాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల ప్రజలకు చేరే విధంగా గ్రామసభలు జరిగాయి. సభలో లబ్దిదారుల జాబితాను అధికారులు వెల్లడించారు. ఈగ్రామసభలకు హాజరైన తహసిల్దార్ డి.సైదులు, ఎంపీడీవో పి.విజయ, ఎంపీఓ సోమ్లా నాయక్, వ్యవసాయ శాఖాధికారి వీరాసింగ్ లు ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారుల ఎంపిక నిరంతరమైన ప్రక్రియ అని, గ్రామసభ అయిపోయినాక కూడా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామసభలలో ఏఈ ప్రదీప్, డిప్యూటీ తహసీల్దార్ లావణ్య, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఆర్.శరత్ కుమార్, సీహెచ్.లక్ష్మి నిర్మల, డీటీ సుచిత్ర, ఎఎస్సై మాగ్య నాయక్, మిషన్ భగీరథ ఏఈ ఎన్.రాకేష్, పీఆర్ ఏఈ అజయ్, పంచాయతీ కార్యదర్శులు బి.రమేష్, జి.సురేష్, లతా ప్రియదర్శిని, రామోజీ, లెనిన్, పి.సురేష్, ఎ.రవి, ఏఈఓ లు శ్వేత, తదితరులతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తోపాటు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ పంచాయతీరాజ్ తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలి

- డీఈవో డాక్టర్ ఎ.రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ-మరిపెడ
విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబాబాద్ లోని ఏకశిలా ఏంజెల్స్ హై స్కూల్ లో ఎల్టా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్, జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా స్థాయి ఆంగ్ల ఒలంపియాడ్ ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండా ఆంగ్ల పత్రికలు చదవాలని, విద్యార్థులు వారి స్థాయిని బట్టి డిక్షనరీలు ఉపయోగించాలన్నారు, స్పెల్ బీ, స్పెల్ విజర్డ్ లాంటి పోటీ పరీక్షలలో పాల్గొనాలని కోరారు.. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అతిథులు జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏకశిలా ఏంజెల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి, ఎల్టా జిల్లా బాధ్యులు సత్యనారాయణ, సైదులురెడ్డి, లక్ష్మయ్య, శ్యామలాదేవి, అనిత, మండల బాధ్యులు, గైడ్ టీచర్స్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన పోలీస్ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్‌కేకన్ నేతృత్వంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2025 రెండవ రోజు బుధవారం అదే జోరుతో కొనసాగింది. జిల్లా పోలీసుల మధ్య క్రికెట్, కబ్బాడి, వాలీబాల్, లాంగ్ జంప్, షాట్ పుట్, 400,1500, 5కేమ్ పరుగు పందెం, చెస్, క్యారెమ్స్, మొదలగు పోటీలు నిర్వహించారు. గురువారం కికెట్, వాలీబాల్, కబడ్డీ ఇతర అంశాలలో ఫైనల్ పోటీలు నిర్వహించి సాయంత్రం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐఎస్, విశిష్ట అతిథి డీఎఫ్‌వో విశాల్ ఐఎఫ్ఎస్ చేతుల మీదుగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం ఉంటుంది.

దేశం గర్వపడేలా విజయాలు సాధించాలి

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నవతెలంగాణ-మరిపెడ



దేశం గర్వపడేలా విజయాలు సాధించాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని మరిపెడ మండలం భూక్యతండాకు చెందిన మౌంటైనర్ భూక్య యశ్వంత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ సాధించిన విజయాల గురించి వెంకయ్యనాయడు తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాకు చెందిన మారుమూల గిరిజన తండా నుంచి అతి పిన్న వయసులో ఇన్ని విజయాలు సాధించడం అభినందనీయమన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎవరెస్ట్ శిఖరం అధిరోహించాలనే యశ్వంత్ సంకల్పం గొప్పదన్నారు. ప్రభుత్వాలకు యశ్వంత్ లాంటి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి పేరు తీసుకురావాలని యశ్వంత్‌కు సూచించారు.

మళ్లీ వచ్చేది ఎవరో..?

- నేడు మానుకోటలో మున్సిపాలిటీ చివరి సమావేశం
- పీఎస్ఆర్ గార్డెన్‌లో పాలకమండలికి వీడ్కోలు

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎన్నో ఆశలు ఆకాంక్షలతో అభివృద్ధి సాధించాలని ప్రజలకు ఏదో మేలు చేయాలని ఆకాంక్షతో మున్సిపాలిటీలో అడుగు పెట్టిన కౌన్సిలర్లు మొండిచేతో విను తిరుగుతున్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి చేయలేక ప్రభుత్వ అభివృద్ధి నిధులు రాక వచ్చినా నిధులు సక్రమంగా ఖర్చు చేయలేక ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చలేక పాలక మండలి కౌన్సిలర్లు మొండి చేతితో వెను తిరుగుతున్నారు. మున్సిపాలిటీల పాలకమండలిలకు పదవీకాలం నేటితో(గురువారం) ముగియనుంది. 2019 జనవరి 27న ప్రమాణ స్వీకారం చేసిన మున్సిపల్ కౌన్సిలర్లు పాలకమండలిల పదవీకాలం2025 జనవరి 26 తో ముగుస్తుంది. కాని 25వ తేదీన శనివారం, 26వ తేదీన జనవరి 26 గణతంత్ర దినోత్సవం ఉండడంతో 24వ తేదీనే కౌన్సిలర్లకు, పాలకమండలి సభ్యులకు భారీగా వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేశారు. ఇదే రోజు మున్సిపాలిటీలో చివరి మున్సిపల్ పాలకమండలి సమావేశం కూడా ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రం, పార్లమెంట్ కేంద్రం డివిజన్ కేంద్రం ఐదు జిల్లాలకు కూడలి అయిన మహబూబాబాద్ జిల్లా కేంద్ర మున్సిపాలిటీలో ప్రజలకు ఏదో చేయాలని, ఎంతో చేయాలని ఆశ, ఆకాంక్షతో గెలుపొందిన కౌన్సిలర్లకు నిరాశ ఎదురైందని చెప్పక తప్పదు. గత ఐదు సంవత్సరాలుగా తమకు వీలైనంత శక్తి మేరకు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కౌన్సిలర్లు పదవీకాలం జనవరి 26తో ముగియనుంది. నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అన్ని సంక్షేమ పథకాలు విజయవంతం చేసిన కౌన్సిలర్లకు నిరాశ ఎదురైంది. ప్రజల అవసరాలు, ఆశలు, ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులు చేయలేక ప్రభుత్వం నుండి నిధులు రాక వచ్చినా నిధులపై కలెక్టర్ల అంక్షలు ఉండడంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేయలేక కౌన్సిలర్లు తల్లడిల్లిపోయారు. ఏది ఏమైనప్పటికీ కౌన్సిలర్‌ల పదవీ కాలం నేటితో ముగి యనుంది. కౌన్సిలర్లతో నేడు(గురువారం) మహబూబాబాద్ మున్సిపాలిటీలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పీఎస్ఆర్ గార్డెన్‌లో భారీ ఎత్తున సభ నిర్వహించి కౌన్సిలర్లకు వీడ్కోలు పలకనున్నారు. ప్రస్తుతం ఉన్న 36 వార్డులకు గాను 35 మంది కౌన్సిలర్లు సగం మంది గతంలో గెలిచినవారు ఉండగా ఈ35 మందిలో ఎవరు మళ్లీ కౌన్సిలర్‌లుగా గెలుస్తారో మళ్లీ మునిసిపాలిటీలో అడుగు పెడతారనేది ఆసక్తిగా మారింది.

రూ.50 కోట్ల నిధులు వస్తే సంతృప్తిగా ఉండేది



గత అసెంబ్లీ ఎన్నికల ముందు మహబూబాబాద్ ఎన్నికల సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన రూ.50 కోట్ల నిధులు వచ్చి ఉంటే మానుకోట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ఉండేవారం. పట్టణం రోజురోజుకు విస్తరిస్తుంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు రాకపోవడంతో అభివృద్ధి చేయలేకపోయాము.

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

ప్రజలతో మమేకమయ్యాం..



ఆర్థిక వనరులు నిధులతో సంబంధం లేకుండా అన్నిరకాల పనులు చేయడంలో ప్రజలతో మమేకమయ్యాం. పాలకవర్గాల వైఫల్యం మూలంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేయలేకపోయాం. నిధులు వచ్చి ఉంటే అభివృద్ధి చేసి ఉండేవారం. కాంట్రాక్టర్లకు భారీగా కోట్లాది రూపాయల బకాయిలు ఉన్నాయి.

- మున్సిపల్ వైస్‌చైర్మన్ మారినేని వెంకన్న

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చలేక పోయాం



మహబూబాబాద్ మున్సిపాలిటీలో కౌన్సిలర్లు తమ శక్తి మేరకు అభివృద్ధి సాధించాలని, ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయ లేకపోయాం. 2014-2019తో పోలిస్తే అభివృద్ధి పనులలో వెనుక బడిపోయాయి. శివారు కాలనీలో అభివృద్ధి చేయ లేకపోయాం. నిధులు రాకపోవడం, వచ్చిన నిధులపై కలెక్టర్ ఆజమాయిషి ఉండడంతో ప్రజల అవసరాలు మేరకు అభివృద్ధి చేయ లేకపోయాం. 14వ, 15వ ఫైనాన్స్ నిధులు లేకపోవడం, ఎస్సీ ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు లేకపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లించడంతో, పట్టణ ప్రగతిపేరుతో ఖర్చు చేయడంతో ప్రజల అవసరాలు నెరవేరలేదు. అసంతృప్తితోనే వెనుకడుగు వేస్తున్నాం.

- సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్..
- మండలంలో సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-గూడూరు
అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. బుధవారం మండలంలో ఎమ్మెల్యే మురళీనాయక్ సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పలు గ్రామాలలో గ్రామ ప్రజా పాలన గ్రామ సభల్లో పాల్గొన్నారు. గాజుల గట్టు గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి న్యాయం చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలను ఈనెల 26న



అందిస్తామని తెలిపారు. తదుపరి మండలంలోని మదనపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోడసక్రు అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే పరామర్శించారు

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

మండలంలోని గాజులగట్టు గ్రామంలోని వైద్య ఆరోగ్యశాఖ సబ్‌సెంటర్ కాంపౌండ్‌వాల్ రూ.ఐదు లక్షలతో నిర్మాణానికి, అలాగే వెంగంపేట గ్రామంలోని గ్రామ



పంచాయతీ నిర్మాణానికి ఎస్ఆర్ఈజీఎస్ నిజూ.ఇరవై లక్షలు నిధులతో, ఎర్రగుంట తండాలో సీడీఎఫ్ ఫండ్ నుండి రూ.ఐదు లక్షలు నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు

కళ్యాణలక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్ చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మంది లబ్దిదారులకు రూ. 3,403,944/- విలువగల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో గూడూరు తహసీల్దార్ శ్వేత, డిప్యూటీ తహసీల్దార్ కోమల, ఎంపీడీవో వీరస్వామి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టే వెంకన్న, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోతు కొమ్మల నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి, కోమల రమణారెడ్డి, అర్రెమ్ వీరస్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా వాయిస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు టౌన్ అధ్యక్షులు రసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండీ. రసూల్, మండల కార్యదర్శి సుర గంగయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు, టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్, మండల నాయకులు కుంచపు సాంబయ్య, ఓర్సు సూరయ్య, మాజీ విద్య కమిటీ చైర్మన్ ఓర్సు సూరయ్య, శివరాత్రి శ్రీను, శివరాత్రి గురువయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- డోర్నకల్‌లో పర్యటించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్/డోర్నకల్/గార్ల:
ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. డోర్నకల్ మండలంలో బుధవారం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వివిధ పాఠశాలలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మోడల్ స్కూల్‌ను సందర్శించి జీరో వన్ జీరో పద్దు కింద జీతాలు రావాలని చేస్తున్న పోరాటానికి మొదటి నుంచి తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, వారికి మద్దతుగా ఎన్నో పోరాటాలలో కీలక పాత్ర పోషించామని తప్పకుండా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. మైనార్టీ గురుకులాన్ని సందర్శించగా గురుకులంలో విద్యుత్ సమస్య ఉన్నట్లు ప్రిన్సిపాల్ రిజ్వానా నర్సిరెడ్డి లిఖితపూర్వకంగా వినతి పత్రం అందించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని, నిత్యవసర వస్తువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించి తగిన సూచనలు చేశారు. స్థానిక ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుని ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డు సమస్యలు, సీపీఎస్ రద్దు తదితర సమస్యలను ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు, ఆనందరావు, అప్పిరెడ్డి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్, డోర్నకల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, ఎస్ శ్రీను, శంకర్, సాహెబలి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలి

- సర్వే బృందానికి సీపీఐ(ఎం) వినతి



నవతెలంగాణ-గార్ల:
స్థానిక సీహెచ్‌సీ హాస్పిటల్‌లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో ఉన్న సీహెచ్‌సీ హాస్పిటల్‌కు వసతుల సర్వే నిమిత్తం వచ్చిన కేంద్ర వచ్చిన కేంద్ర పరిశీలన వైద్య బృందం అధికారులు షంతీల్ కుమార్, నిలోహణలకు సీపీఐ(ఎం) అధ్వర్యంలో బుధవారం మండల కార్యదర్శి ఎ.సత్యవతి, మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ మండలమైన ఈప్రాంత హాస్పిటల్‌ను నూతనంగా రూ.5 కోట్ల వ్యయంతో సకల సౌకర్యాలతో 30 పడకల ఆసుపత్రి నిర్మించినప్పటికి వైద్యులు, సిబ్బంది లేక ప్రజలకు ప్రభుత్వ వైద్యం కరువైందన్నారు. పోస్టుమార్టం గది ఏర్పాటు, మహిళ వైద్యురాలు నియామకం కలగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. మందుల కొరత, వైద్యులు,సిబ్బంది కొరత కారణంగా రోగులు అనేక ఇబ్బందులు పడుతూ ప్రాణాలు కాపాడుకునేందుకు ఖమ్మం, మహబూబాబాద్ వంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంబటి వీరస్వామి, కుంట రామకృష్ణ, సంగు నాగరాజు, మైసా అశోక్, కందునూరి సుజాత, పద్మావతి, ఉమా, కోటయ్య, సాయి, రమేష్ వెంకటేష్, రాము, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

సీహెచ్‌సీ హాస్పిటల్‌ను పరిశీలించిన కేంద్ర సర్వే బందం

నవతెలంగాణ-గార్ల:
స్థానిక సీహెచ్‌సీ హాస్పిటల్ లో ప్రభుత్వ వైద్యం పేదలకు నిరంతరం అందే విధంగా కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ పరిశీలన బృందం అధికారి షంతిల్ కుమార్, జాతీయ అరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారిణి నిలోహణలు అన్నారు. స్థానిక సీహెచ్‌సీ హాస్పిటల్‌ను తమిళనాడులోని గాంధిగ్రాంకు చెందిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ అధికారి షంతిల్ కుమార్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పరిశీలన బృందం బుధవారం హాస్పిటల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్పటల్‌లో రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వైద్య అధికారులు, సిబ్బంది పని తీరును సూపరింటెండ్ శ్రీధర్‌గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. హస్పటల్‌లో ఓపి వార్డులను, ల్యాబ్ ను, ఇంజక్షన్ గది, ఆపరేషన్ థియేటర్‌లతో పాటు మౌళిక సదుపాయాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో మార్చురీ, ఆక్సిజన్ ప్లాంట్ రన్, ఈసీజీ, స్కానింగ్ మిషన్‌లు, మందుల కొరత, ప్రత్యేక వైద్యుల నియామకం, వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని తదితర సమస్యలను పలు రాజకీయ పార్టీల నాయకులు పరిశీలన బృందానికి తీసుకువెళ్ళారు. బయో వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక ఏజెన్సీ కి అందించాలని వైద్యాధికారులకు సూచించారు. హస్పటల్‌లో పరిశీలించిన సమస్యలు, వచ్చిన వినతులను ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ హన్మంతరావు, డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్ తదితరులు ఉన్నారు.





మంచు కురిసే వేళలో..!

- ఉదయం 9 గంటలు దాటినా బయటకు రాని సూర్యుడు
- పొగమంచుతో వాహనదారుల ఇబ్బందులు

నవతెలంగాణ-పెద్దవంగర:
దట్టమైన పొగ మంచు పెద్దవంగరను కమ్మేయడంతో బుధవారం వాహనదారులు, ప్రజలు బయటికి రావడానికి ఇబ్బందులు పడ్డారు. ఉదయం 9 దాటినా కూడా సూర్యుడు బయటకు రాకపోవడంతో వృద్ధులు అగచాట్లు పడాల్సి వచ్చింది. ఎదురుగా పది అడుగుల దూరంలో ఉన్నవి కూడా కనిపించినంతగా పొగ మంచు కమ్మేసింది. దీంతో వాహనచోదకులు లైట్లు, ఇండికేటర్లు వేసుకుని మరి ప్రయాణం సాగించారు. చెట్ల ఆకులపై, కొమ్మలపై నుంచి మంచు బిందువులు పడ్డట్టుగా రాలాయి. పొగమంచు వేకువజాము నుండే క్రమేణా పెరగడంతో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు నానా అవస్థలు పడ్డారు. ప్రయాణంలో వాహనచోదకులపై పొగమంచు నీటి బిందువులు మీద పడడంతో తడిసిముద్దయ్యారు.

కార్మికులకు రూ.పదివేల వేతనం ఇవ్వాలి

జల్లే జయరాజ్, సీఐటీయూ మండల కార్యదర్శి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలను సందర్శించిన అనంతరం, మధ్యాహ్న భోజన కార్మికులను ఉద్దేశించి సీఐటీ యూ మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ ప్రభుత్వాలు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చినట్లయితే మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.పదివేలు ఇస్తామని చెప్పి సంవత్సరం అయినా కూడా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.పదివేల వేతనం ఇవ్వాలని, ప్రతి నెలా బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో కొమ్మాల నలిని రమ, యాదమ్మ , ఐలమ్మ శోభ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బయ్యారం:
మండల పరిధిలోని బాలాజీపేట గ్రామ పంచాయతీలోని జగ్నితండాకు చెందిన లాకావత్ మక్కు తల్లి లాకావత్ దర్గసకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు బత్తిని రామ్మూర్తి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన డబ్బులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సీఎం సహాయ నిధి నుండి రూ.41వేల చెక్కును మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.

ముమ్మరంగా గ్రామ సభల నిర్వహణ

కాళేశ్వరం గ్రామపంచాయతీలో...

నవతెలంగాణ-మహాదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై బుధవారం మండలంలోని కాళేశ్వరం గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ రాథోడ్ ప్రహ్లాద్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీపాల్, డిప్యూటీ తాసిల్దార్ కే కృష్ణ, మండల వ్యవసాయశాఖ అధికారి సుప్ర జ్యోతి పాల్గొన్నారు. గ్రామ సభలో లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. ఉపాధి హామీ ఏపీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, గిర్దవర్ జగన్ మోహన్ రెడ్డి, ఏఈఓ పుష్పలత, పంచాయతీరాజ్, రెవెన్యూ, అగ్రికల్చర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా అంబటిపెల్లి పెద్దంపేట మెట్పల్లి. గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. కాళేశ్వరం గ్రామంలో తమకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేర్లు లేవని అధికారులను గ్రామ సభలో నిలదీశారు. ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో శాంతించారు.



బొమ్మపూర్ గ్రామంలో...

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో రైతు భరోసా ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డ్స్ పథకాల కోసం గ్రామ సభ బుధవారం నిర్వహించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ డీటీ కృష్ణ, ఏఈఓ ధర్మేంద్ర, ఉపాధి హామీ ఈసి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ప్రసాద్, పోలీసులు, ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్, ఐకేపీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పెద్దంపేట గ్రామంలో ....

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డ్స్ పథకాల కోసం గ్రామ స్పెషల్ ఆఫీసర్ పాగే సమ్మయ్య ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఏఈఓ రచన, టీఏ తిరుపతి, గ్రామ కార్యదర్శి బల్ల సృజన్, రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్ రఘు, పోలీసులు, ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్, ఐకేపీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

శీపాద ట్రస్ట్ చైర్మెన్ శ్రీనుబాబు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభాపతి శ్రీపాదరావు స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. ముందుగా పొలిటికల్ జట్టు వర్సెస్ ప్రెస్ జట్టు క్రికెట్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. శ్రీను బాబు కీపింగ్,బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు, సహకార బ్యాంకు చైర్మన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, మాజీ జెడ్పీటీసీ భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ యూత్ మాజీ అధ్యక్షులు కటకం అశోక్, మండల యూత్ అధ్యక్షులు నగేష్ యాదవ్, మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవల్లి మమత నాగరాజు, కాంగ్రెస్ నాయకులు కామెడీ శ్రీనివాస్ రెడ్డి, అశోక్ పవన్ శర్మ, అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, నాయకులు కోట సమ్మయ్య పాల్గొన్నారు.


సరస్వతీ విగ్రహ రాయికి పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద సరస్వతీ పుష్కరాల సందర్భంగా సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ తయారీ గురించి దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం బుధవారం తమిళనాడు లోని మహాబలిపురానికి దేవాదాయ శాఖ స్థపతి ఆధ్వర్యంలో వెళ్లి విగ్రహం తయారు చేయు రాయికి పూజలు చేశారు. అనంతరం శిల్పికి ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ స్థపతి వల్లి నాయుగం కార్యనిర్వహణాధికారి ఎండపల్లి మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అసిస్టెంట్ స్థపతి గణేష్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం మండల అధ్యక్షులుగా సతీష్

నవతెలంగాణ-రేగొండ



పద్మశాలి సంఘం రేగొండ మండలం అధ్యక్షులుగా రేగొండ గ్రా మానికి చెందిన మంతెన సతీష్‌ను బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ నియమించడం జరిగింది. రేగొండ మండల అధ్యక్షులుగా ఎన్నికైన సతీష్ మాట్లాడుతూ తన నియా మకంకు సహకరించిన టీఆర్పిఎస్ రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు ఇప్పకాయల నరసయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాజేం ద్రప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

ఆన్‌సాన్‌పల్లి అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఆన్‌సాన్ పల్లి గ్రామ అభివృద్ధికి భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికారులు సహకరించేలా చూడాలని గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుగులోతు జగన్ నాయక్ ఇటీవల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఈ నెల 20న భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్‌కు లేఖ రాసి,జీఎంతో ఫోన్లో మాట్లాడినట్లుగా, అట్టి లేఖను మాజీ సర్పంచ్ జగన్, ఎంపిపి దూలం సులోచన తోపాటు గ్రామస్తులు మంత్రి ఆదేశాలతో జీఎంకు బుధవారం లేఖను అందజేశారు. కోల్ మైన్స్, సింగరేణి బొగ్గు తవ్వకాలకు దగ్గరలో గ్రామం ఉన్నందున భూగర్భజలాలు అడుగంటి పోతున్నట్లుగా తెలిపారు గ్రామంలో హనుమాన్, నాగులమ్మ,పోచమ్మ ఆలయాల షెడ్లు నిర్మాణాలకు కావాల్సిన సామగ్రి, బస్ స్టాప్, ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కావాల్సిన సామగ్రి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

గణతంత్ర భారత్ సెమినార్‌ను విజయవంతం చేయాలి

తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ జాగ తి ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నాయకత్వం లో హైదరాబాద్ లో నిర్వహించనున్న గణతంత్ర భారత్ - జాగృత భారత్ సెమినార్ విజవంతం చేయాలని తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాడా హరీష్ రెడ్డి కోరారు. బుధవారం జిల్లా కేంద్రం లో జాగృతి సెమినార్ గోడపత్రికను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేష్,సందీప్ గౌడ్, శివప్రసాద్ రెడ్డి ,వినయ్,పవన్,ప్రదీప్,వంశీ,చందు,వెంకటేష్, దీపక్ జాదవ్ పాల్గొన్నారు.

'ఆదర్శ పాఠశాల' పిలుస్తోంది !

మోడల్ స్కూళ్లలో 6 నుంచి 10వతరగతి వరకు ఖాళీలు

ప్రవేశాలకు ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తుల ఆహ్వానం

ఏప్రిల్ 3నుంచి హాల్‌టికెట్లు, 13న పరీక్ష

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆంగ్ల మాధ్యమంలో చదవాలనుకునే విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నాయి. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నాయి. దీంతో ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు ఆసక్తిని చూపుతున్నారు. ప్రస్తుతం 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగ తిలో 100సీట్లు, 7నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న పరిమిత సీట్లకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 28వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు.

కాటారం సబ్ డివిజన్లో మల్హర్‌రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో, మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు గ్రామంలో, కాటారం మండలంలోని గంగారాం గ్రామంలో మూడు ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. ఈ మూడు పాఠశాలల్లో 6నుంచి పదో తరగతి వరకు విద్యాబోధన జరుగుతుండగా 2,300మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఒక్కో పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి 100 సీట్లు ఉన్నాయి.మిగిలిన తరగతులకు సంబంధించి ఖాళీలను బట్టి భర్తీ చేయనున్నారు. ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఆన్లైన్ లో హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. 6 తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసీ విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ,దివ్యాంగ విద్యార్థులు రూ.125 ఫీజు చెల్లించాలి.

పరీక్ష విధానం..

ఆరో తరగతి ప్రవేశ పరీక్షలో 100 ప్రశ్నలకు 100 మార్కులు ఉంటాయి. ప్రశ్నాపత్రం తెలుగు, ఇం గ్లిష్ మీడియంలో ఉంటుంది. తెలుగు, గణితం, ఎన్విరాన్మెంటల్ సైన్స్, ఆంగ్ల పాఠ్యాంశాల్లో ఒక్కో దాని నుంచి 25 ప్రశ్నలు ఉంటాయి. 7నుంచి 10వ తరగతి వారికి గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రం, ఇంగ్లిష్ నుంచి 100 ప్రశ్నలు వస్తాయి. ఒక్కో దాని నుంచి 25 ప్రశ్నలు ఇస్తారు. 2గంటల పాటు ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్ష ఉంటుంది.



సద్వినియోగం చేసుకోవాలి

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఒక్కో పాఠశాలలో పరిమిత సీట్లకు ప్రభుత్వం అవ కాశం కల్పించింది. ఆదర్శ పాఠశాలల్లో నాణ్యమైన విద్య క్రమశిక్షణతో మెరుగైన ఫలితాలను విద్యార్థు లు సాధిస్తున్నారు. విద్యార్థులను చేర్చేందుకు. తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.

-పూర్ణచందర్, ఎడ్లపల్లి మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్

రిజర్వేషన్..టెన్షన్..?

పల్లెల్లో స్థానిక ఎన్నికల సందడి

హడావిడి చేస్తున్న ఆశావాహులు

మండలంలో 15 పంచాయతీలు, 128 వార్డులు

నవతెలంగాణ-మల్హర్ రావు

స్థానిర సంస్థల ఎన్నిక నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల సందడి నెలకొంది. ఆశావహులు పలకరింపులు, విందు,వినోదాలతో ముందుకు సాగుతున్నారు. వచ్చే నెలలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి మార్చిలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసినట్టు సమాచారం. దీంతో ఆశావ హులు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.

మండలంలో 2019లో 15 గ్రామ పంచాయతీలకు, 128 వార్డులకు ఎన్నికలు జరిగాయి. అయితే కొత్తగా పాత రుద్రారం,రావులపల్లి ఇటీవల మరో రెండు కొత్త జీపిలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. రిజర్వేషన్ల దామాషా ఖరారుపై బీసీ కమిషన్ రసరత్తు చేస్తోంది. అయితే రసార పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తా రా..? కొత్తగా రిజర్వేషన్లు మారుస్తారా..? అనే దానిపై ఆశావాహుల్లో టెన్షన్ మొదలైంది. ఈ క్రమంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో ఉన్న సామాజిక వర్గాలను బట్టి రిజర్వేషన్లపై అంచనా వేసుకుంటున్నారు. అన్నీ కలిసొస్తే



మరో నెల రోజుల్లో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తోందని నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం కాగా, రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉంది. ఈ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతున్న క్రమంలో ఫిబ్రవరి అఖరులో లేదా మార్చిలో ఎన్నికలు ఉండవచ్చన్న ప్రచారం జరుగుతోంది. రిజర్వేషన్లు కలిసొస్తే పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

సందిగ్ధంలో నాయకులు..

స్థానిక సంస్థల సమరం సమీపిస్తుండటంతో నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఉన్న పార్టీలోనే కొనసాగాలా..? పక్క పార్టీలోకి జంప్ చేయాలా..? అనే సందిగ్ధంలో ఉన్నారు. కొందరు పార్టీతో పని లేకుండా ఓటర్లను పలకరిస్తూ తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే పదేండ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలో రావడంలో ఆ పార్టీలోని నాయకుల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై జోష్ పెరిగింది. మండలంలో గత పాలకవర్గాల్లో సర్పంచులు, వార్డులు అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీకి చెంది న వారే గెలుపొందారు. కొన్ని చోట్ల కాంగ్రెస్ నుంచి గెలుపొందిన తర్వాత గులాబీ గూటికి చేరారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలు మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దీంతో గతంలో బీఆర్ఎస్ కు వెళ్లిన వారు తిరిగి సొంత గూటికి వచ్చేందుకు పావులు కదుపుతున్నారు. సర్పంచులు,వార్డు స్థానాలపై ఆశలు పెంచుకుని పార్టీ పెద్దల మద్దతు కూడ గట్టుకునే ప్రయత్నం మొదలు పెట్టారు. ఏండ్లుగా పార్టీని నమ్ముకున్న వారు ఈ సారి తమకు పదవీ యోగం ఉంటుందనే ఆశతో ఎన్నికలకు రెడీ అవుతున్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు

ఇప్పటికే దాదాపు ఏడాచ కాలంగా గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. దీనికితోడు మున్సిపాల్టీల పాలకవర్గాల పదవీ కాలం కూడా ఈ నెలాఖరుతో ముగుస్తుంది. దీంతో మొదట పంచాయతీ ఎన్నికలు నిర్వహించి తర్వాత మున్సిపల్ ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే మండల వ్యాప్తంగా ఆదికార యంత్రాంగం పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమైంది. ఇప్పటికే అధికారులు ఓటరు జాబితాను సైతం సిద్ధం చేసి ఉంచారు. మరో నెల రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవరాశాలు కనిపిస్తున్నాయి.

విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం అంకుషాపూర్ గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో నైపుణ్యం కనబరిచిన విజేతలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువతకు క్రీడలపై ఉన్న ఆసక్తి చదువుపై కూడా ఉండాలన్నారు. భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టేకుమట్ల మండలం అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, మాత శ్రీ ఫౌండేషన్ అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఏమ్మా... మీ పేరేంటి ?

గ్రామసభలకు హాజరైన కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం.



ఏమ్మా నిపేరేంటిని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహల్ శర్మ కాటారం మండలంలో కొత్తపల్లి,ధన్వాడ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలకు హాజరై దరఖాస్తుదారులతో మాట్లాడారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నకు అర్జీదారు నాపేరు అజ్మీర సమ్మక్క కలెక్టర్ ... ఏ పథకం కోసం దరఖాస్తు ఇస్తు న్నారు. సమ్మక్క రేషన్ కార్డు కోసం..ఒకే, నాకు ఇవ్వండని దరఖాస్తు తీసుకుని తహసీల్దార్ నాగరాజును సమ్మక్క దరఖాస్తు ఇచ్చారు. రిజిస్టర్ లో నమోదు చేయండని ఆదేశించారు.రెండవ రోజు జరుగుతున్న ప్రజాపాలన గ్రామ సభలకు పరిశీలించారు.దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన అర్జీదారులతో కలెక్టర్ ము కాముఖీ అయ్యారు. గ్రామసభకు విచ్చేసిన ప్రజలకు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పథకాల అమలు ప్రక్రియ నిరం తరం ఉంటుందని, పేర్లు లేని ప్రజలు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులు అధికారులు ఆన్లైన్ లో నమోదు చేసి క్షేత్రస్థాయిలో దరఖా స్తు దారుల విచారణ జరిపి అర్హులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. పలుచోట్ల గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో సొంత ఇల్లు ఉన్న వారిని, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిని చేర్చారంటూ ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. అలాంటి వారి పేర్లను గుర్తించి వెంటనే అధికా రులు తొలగిస్తారని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ నరేష్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు, డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ఆమోదంతో లబ్ధిదారుల ఎంపిక

మల్హర్‌రావు : గ్రామసభల ఆమోదంతోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అర్హుల జాబితాలపై బుధవారం మండలంలోని ఆన్ సాన్ పల్లి, ఎడ్లపల్లి, కొండంపేట,కొయ్యూర్, మల్లంపల్లి దుబ్బపేట, చిన్నతూండ్ల, అడ్వాలపల్లి గ్రామాల్లో సభలను ఎంపిడిఓ శ్యాంసుందర్,తహసీల్దార్ రవికుమార్ తోపాటు పలువురు అధికారులు ప్రారభించారు. రెండవ రోజు గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించారు. పథకాల అర్హుల జాబితాలను గ్రామసభల్లో ఒక్కోటిగా చదివి వినిపించారు. అందులో ఎ లాంటి అభ్యంతరాలు వచ్చినా పరిగణనలోకి తీసుకుంటామ న్నారు. నాలుగు పథకాలకు సంబంధించి సిద్ధం చేసిన అర్హుల జాబితాలో పేర్లు లేని అర్హత కలిగిన వారు ఎవరైనా ఉంటే తిరిగి మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ఎండకట్టాలి

ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య

నవతెలంగాణ -తాడ్వాయి



స్థానిక సంస్థల ఎన్నికల దష్ట్యా కాంగ్రెస్ పార్టీ ఓడిపోతామన్న భయంతో మోసపూరిత గ్రామసభలు నిర్వహిస్తున్నారని, గ్రామ సభల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండగట్టాలని ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ప్రజలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు రైతు భరోసా, రైతు రుణమాఫీ, వ ద్ధులకు, వికలాంగులకు, వీడోలకు ఆసరా పింఛ న్లు సైతం పెంచకుండా, రైతులకు బోనస్ పైసలు వేయకుండా, దళితులకు దళిత బంద్ ఇవ్వకుండా, మళ్లీ స్థానిక ఎలక్షన్లలో గెలవడం కోసం గ్రామసభలు తెరమీదకు తెచ్చిందన్నారు. గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాబోయే ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయాలని అన్నారు. అనంతరం నార్లా పూర్, నర్సాపూర్ ఎంపిటిసిల పరిధి స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, సమన్వయ కమిటీ సభ్యులు రేగ నర్సయ్య కాకా లింగయ్య, రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, దిడ్డి మోహన్ రావు, ముంద్రాతి రాజమౌళి, వగలబోయిన సహోదర్, జీడి బాబు పైడిపల్లి అశోక్, మాజీ సర్పంచ్ గద్దం అరుణ, నూతనంగా ఎన్నుకున్న నార్లాపూర్ ఎంపీటీసీ పరిధి, నర్సాపూర్ ఎంపిటిసి పరిధి స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితుడు ఎండి రహీం(20) చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే... గత ఆదివారం తెల్లవారుజామున సిరివంచ ఉరుసు ఉత్సవాలను ఎండి రహీం తిలకించి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో అంతర్రాష్ట్ర వంతెన నుండి రెండు కిలోమీటర్ల దూరంలో రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్న సంస్థ ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను, డైవర్షన్, బారిగేట్లను అమర్చలేదు. దీంతో సిరివంచ నుండి వస్తున్న ఎండి రహీం, ఎండి అరుబాజ్, ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడగా ఇద్దరి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన ఇతర వాహనదారుడు సహాయక చర్యలు అందించి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. సుమారు 48 గంటలు ఇద్దరు యువకులు కోమాలో ఉన్నప్పటికీ, హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఆ ధునిక వైద్య చికిత్స అందిస్తున్న క్రమంలో ఎండీ రహీం బుధవారం మృతి చెందాడు. ప్రమాదంలో చనిపోయిన యువకుడికి ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మృతుని బంధువులు కోరుతున్నారు

ఎమ్మెల్యే జీఎస్ఆర్ పరామర్శ

నవతెలంగాణ-రేగొండ

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి గంగుల చంద్రారెడ్డి గత రాత్రి రేగొండ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం మృతుడి స్వగ్రామం తిరుమలగిరిలో జరిగిన చంద్రారెడ్డి అంత్యక్రియలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాలొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పున్నం రవి, గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్, రోంటాల వెంకట స్వామి, పల్నాటి శీను, కోలేపాక సాంబయ్య, పట్టెం శంకర్, పోనుగోటి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

ఏవైఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామానికి చెందిన అంబేద్కర్ వాది, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మేంబర్ సంగి రవి తండ్రి రత్నం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను అంబేద్కర్ యువజనసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య పరామర్శించారు. క్రమశి క్షణకు మారుపేరుగా సింగరేణిలో కార్మికుడిగా ఎంతో సేవలు అందించిన రత్నం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సం ఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య, జిల్లా సాంస్కృతిక కార్య దర్శి జన్నే యుగేందర్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద రమేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య నాయకులు గోదా భిక్షపతి, పుల్యాల భగత్, సంపత్, బహుజన సాహిత్య అవార్డు గ్రహీత రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు శీనుబాబు పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండల మాజీ ఎంపీపీ బాన్సోడ రాణిబాయిరామారావు అనారోగ్యంతో బాధపడుతుండగా, అలాగే బెగుళూరు గ్రామంలో పలు బాధిత కుటుంబాలను శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ శీనుబాబు బుధవారం పరామర్శించారు. అలాగే కాళేశ్వరం గ్రామంలో ఉప్పుల లస్మయ్య, మాజీ ఎంపీటీసీ మాచర్ల సారయ్య, ఇనుముల భక్కమ్మ, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ రాజేంద్ర ప్రసాద్ అత్తమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శించారు. అలాగే ఇటీవల కుదురుపల్లి గ్రామం బాన్‌రెడ్డి మృతిచెందగా పరామర్శించారు. కూరతోట కృష్ణమూర్తికి ఇటీవల రోడ్డు ప్రమాదంతో కాలు విరగగా ఆయనను పరామర్శించారు .ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజబాబు, సహకార బ్యాంకు చైర్మన్ సల్లా తిరుపతిరెడ్డి రాజ బాబు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విలాస్‌రావు, మాజీ మాజీ జెడ్పిటిసి భర్త ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్, ఎంపీటీసీ ఆకుతో సుధాకర్, మాజీ యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్, కాంగ్రెస్ నాయకులు కోట సమ్మయ్య వామన్‌రావు, అశోక్ శ్రీనివాస్ రెడ్డి, సమిరెడ్డి, వరప్రసాద్, ఆకుల రాజయ్య మడక ప్రతాపరెడ్డి, తులసి మ హేష్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాపర్ వైరు దొంగలు అరెస్ట్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం పరుశురాం పల్లి శివారులో ఏర్పడ్డ సింగరేణి ఓసి త్రీలో కాపర్ వైరు దొంగలించిన వ్యక్తులను బుధవారం అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. మణుగూరుకు చెందిన ఏడుగురు వ్యక్తులు పరశురాంపల్లి సమీపంలోని సింగరేణి ఓసి త్రీలో 40 వేల రూపాయల విలువైన కాపర్ వైరు దొంగలించినట్లు తెలిపారు. ఆ కాపర్ వైరును ముక్కలుగా చేసి సంచులలో వేసుకొని బస్సు ద్వారా ఆయన ఊరికి వెళ్లడానికి గణపురం బస్టాండ్‌కు వచ్చినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బందితో కలిసి బస్ స్టాండ్ కి వెళ్లి తనిఖీ చేశారు. భద్రాద్రి కోటాగూడెం జిల్లా మణుగూరుకి చెందిన ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా రౌతు భరత్, పల్లపు నర్సింహా రావు, కల్లూరి కనకయ్య, రౌతు మల్లేశ్వరి, మక్కల రజిత, రామాదేవి. చిట్టీ తామే తీసినట్లు నేరం ఒప్పు కున్నట్లు ఎస్సై తెలిపారు.

కాళేశ్వరం సంఘటన పట్ల బీజేపీ నిరసన

నవతెలంగాణ మహదేవపూర్

కాళేశ్వరంలో ఫోక్ సింగల్ మధుప్రియ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గర్భాలయంలో తలుపులు మూసి, దర్శనాలను నిలిపేసి ఫోక్ సాంగ్ షూట్ చేసిన ఘటన పట్ల కాళేశ్వర ఆలయ ఈవో ఆఫీసు ఎదురుగా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. అధికార పార్టీ ఈ నియోజకవర్గంలో ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారుల ద్వంద్వ వైఖరి, ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, బొల్లం కిషన్, గోరె శ్రీకాంత్, కాటారం, మాలహర్‌రావు మండల అధ్యక్షులు పాగే రంజిత్, బండ శ్రీకాంత్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలీఫ్, కొక్కు శ్రీనివాస్, తదితర నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం జనవరి 22, 2025



నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు

నవతెలంగాణ - ములుగు

గ్రామ సభల్లో నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు అన్నారు. ములుగులో బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మల్లిఖార్జునరావు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు, ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్ల కానీ ఇతరత్రా పథకాలు అన్నీ నిజమైన లబ్ధి ధారులకు మాత్రమే అందించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, ములుగు, వెంకటాపూర్ కార్యదర్శులు ముత్యాల రాజు, బండి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల అయిలయ్య, మాతంగి శ్యామ్,కుమ్మరి సాగర్ ,మణిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన పీఆర్సీ అమలు చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పస్వామి

నవతెలంగాణ - ములుగు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి మెరుగైన నూతన పీఆర్సీ అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పస్వామి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోయగూడెంలో ములుగు మండలం అధ్యక్షులు వి స్వామి, సీనియర్ నాయకులు వి దిలీప్ తో కలిసి టిపిటిఎఫ్ 2025 క్యాలెండర్‌ను పాఠశాల ఉపాధ్యాయులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317జీఓ వల్ల నష్టపోయిన అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జీఓ 317 వల్ల నష్టపోయిన మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ కనకరాజు, ఉపాధ్యాయులు ఆగయ్య, రాజయ్య, అరుణకుమారి, సునితాదేవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణను అవమానించిన వారిని అరెస్ట్ చేయాలి : ఎమ్మెస్పీ

నవతెలంగాణ - ములుగు (వెంకటాపూర్)



మందకృష్ణమాదిగని అవమానించిన వారిని అరెస్ట్ చేయాలని ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ కోరారు. బుధవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి పై చర్య తీసుకోవాలని కోరుతూ వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై జక్కుల సతీష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ మాదిగ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ జరగడమే సామాజిక న్యాయమే ధ్యేయంగా మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా అలు పెరుగని పోరాటం చేస్తున్నాడని అన్నారు. తాడువాయి మండలం నర్సాపూర్‌కు చెందిన పసుల రామ్మూర్తి ప్రజలను రెచ్చగొట్టే విధం గా మందకృష్ణ మాదిగని కించపరిచే విధంగా మాట్లాడుతు న్నాడని ఆరోపించారు. పసుల రామ్మూర్తి పై చట్టపరంగా చర్యల లు తీసు కోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వెంకటా పూర్ మండల అధ్యక్షులు మోరె లింగస్వామి మాదిగ, ఎం ఎస్ వి వెంకటాపూర్ మండల అధ్యక్షులు దొమ్మటి రమేష్ మాదిగ, గడ్డ మీది సంపత్‌మాదిగ, కాడపాక రాజుమాదిగ, గడ్డం రమేష్ మా దిగ, గాజుల శ్రీనివాస్‌మాదిగ, కాలేసి కిరణ్‌మాదిగ, వేల్పుల అనిల్ మాదిగ, గడ్డమీది అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో దరఖాస్తులకు ఆహ్వానం

● ప్రిన్సిపాల్ నర్మదా భాయి



నవతెలంగాణ - ములుగు

గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరంలో చేరడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రకటన విడుదల అయ్యిందని ఈసందర్భంగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ములుగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మదా భాయి బుధవారం తెలిపారు. ఆసక్తిగల వారు ఫిబ్రవరి 2వ తేది వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ ఆమె కోరారు.

దివ్యాంగుల ఉపాధి, పునరావాస పథకం

● జిల్లా సంక్షేమ అధికారిని కుచన శిరీష

నవతెలంగాణ - ములుగు

దివ్యాంగులు ఆర్థిక స్వావలంబన పొంది, ఇతరుల వలే సాధారణ జీవనం గడపడానికి వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, సేవా,వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాధి పొందాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులు ఉపాధి, పునరావాస పథకం ప్రవేశ పెట్టబడిందని జిల్లా సంక్షేమ అధికారిని కుచన శిరీష బుధవారం తెలిపారు. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా రూ.50,000 సబ్సిడీ ఇస్తుందనీ, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ పథకం కింద జిల్లాకు 8 యూనిట్ల ద్వారా 4లక్షల సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందన్నారు. 2024-25కు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతున్నదని,అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది



పొందడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే దివ్యాంగులు www. tsobmms.cgg.gov.in వెబ్ సైట్ జనవరి 23- నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. దరఖాస్తులకు చివరి తేది 2-2-2025 అన్నారు. ఈ పథకం కింద అర్హులు కనీస దివ్యాంగత్వం 40 శాతం నుంచి ఆపై ఉండాలన్నారు. 21 నుండి 55 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. ఆదాయ పరిమితి రూ.1.5 లక్షలకు గ్రామీణ ప్రాంతాలలో, రూ.2లక్షలు పట్టణ ప్రాంతాలలో ఉండాలన్నారు. జిల్లా లోని దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గతంలో సబ్సిడీ, లోను మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకొని నేటి వరకు ఎలాంటి సబ్సిడీ మంజూరు కాలేని, పెండింగ్‌లో దరఖాస్తుదారులు తిరిగి వెబ్ సైట్‌లో కొత్తగా దరఖాస్తు చేయుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖలో సంప్రదించొచ్చని అన్నారు.

నాలుగు సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న 4 సంక్షేమ పథకాలు కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, తరవాత రోజుల్లో అర్హులు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ బుధవారం తెలిపారు. రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించి అర్హులు ఎవరనే అంశంపై పరిశీలన చేసి లిస్టు ప్రదర్శిస్తున్నారని తెలిపారు. అర్హులు పేరు రాలేదని చింతించాల్సిన అవసరం లేదని, పేరు రానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వంలో కుటుంబ పాలన చేసిన బీఆర్ఎస్ నాయకుల చేస్తున్న దుష్ప్రచారం ఎవరు నమ్మొద్దన్నారు. సంక్షేమ పథకానికి అర్హులని ఎవ



రున్నా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జాతీయస్థాయి మెంటర్‌గా డాక్టర్ కందాల రామయ్య

నవతెలంగాణ - ములుగు

జిల్లాలోని ములుగు మండలం అబ్బాపూర్ జెడ్పి హెచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2022 గ్రహీత డాక్టర్ కందాల రామయ్యను జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్సిటిఇ) జాతీయ మెంటర్ మిషన్ (ఎన్ఎంఎం) కింద జాతీయస్థాయి మెంటర్‌గా ఎంపిక చేశారని ప్రధానోపాధ్యాయులు గుండా భాస్కర్ అన్నారు. ఈ ఎంపిక ములుగు జిల్లాకు గర్వకారణంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల వృత్తి, అభివృద్ధి కోసం ఆయన చేసిన విశేష కృషి, భారతదేశంలో విద్యా నాణ్యతను మెరుగుపరిచేందుకు చేసిన కృషిని ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు వెల్లడిస్తోందనీ అన్నారు. 26 ఏళ్ల ఉపాధ్యాయ అనుభవం కలిగిన డాక్టర్ రామయ్య గణితశాస్త్ర బోధనాధ్యయన శాస్త్రం (బోధనా భ్యాసన పద్ధతులు), మనో విజ్ఞాన శాస్త్రం, జీవన నైపుణ్యాలు విద్య, మానసిక ఆరోగ్యం, బోధన-అభ్యసనం ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, చిట్టి పరిశోధనలు వంటి అంశాలలో తన అనుభవాన్ని ఈ కీలక పాత్రకు తీసుకువచ్చిందన్నారు. జాతీయ మెంటర్‌గా ఆయన ఉపాధ్యాయుల వృత్తిపరమైన ఎదుగుదల, సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి, ఆన్‌లైన్ మెంటరింగ్ సెషన్‌ల ద్వారా మార్గనిర్దేశం చేస్తారన్నారు.



డాక్టర్ రామయ్యని జాతీయ మెంటర్ షిప్ పూల్‌లో చేరేందుకు ఎన్సిటిఇ , జాతీయ మెంటోరింగ్ కన్వీనర్ డాక్టర్ దినేష్‌కుమార్ ఈమెయిల్ ద్వారా ఆహ్వానించిందని అన్నారు. మెంటర్-మెంటీ పరస్పర చర్చల కోసం యూనిఫైడ్ మెంటరింగ్ ఇంటర్‌ఫేస్(యుఎంఐ)కు సంబంధించిన సాంకేతిక దిశానిర్దేశం నిర్వహించారని అన్నారు. ములుగు జిల్లా విద్యాధికారి జి. పాణిని, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె మల్లారెడ్డి, జడ్పిహెచ్ఎస్ అబ్బాపూర్ ప్రధానోపాధ్యాయుడు జి. భాస్కర్, ఉపాధ్యాయుల అందరు డాక్టర్ రామయ్యకు అభినందనలు తెలిపారు. ములుగు జిల్లాను జాతీయస్థాయిలో గౌరవనీయంగా నిలపడం పట్ల ప్రశంసించారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షులు కసతల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పాడియా తులసి రామ్ ఆధ్వర్యంలో బుధవారం పీఆర్‌టీయూ 2025 క్యాలెండర్, డైరీలను ములుగు డీఈఓ పాణిని ఆవిష్కరించారు. పీఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు పిఆర్టియువిజయాలను వివరించారు. జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కాటం మల్లారెడ్డి, ఎంఈఓ గొంది దివాకర్, పస్రా జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాలోత్ ఈరునాయక్, నతానియల్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఈసం అన్నపూర్ణ, మండల అసోసియేట్ అధ్యక్షులు మాలోత్ శ్రీరాములు, రాజమౌళి సీనియర్ కార్యకర్తలు రాజేందర్, చల్వాయి మోడల్ స్కూల్ ఏ కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కాటాపూర్‌లో ప్రజా పాలన గ్రామసభ

కాంగ్రెస్ మండల యూత్ నాయకులు నరేష్



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ లో నేడు(గురువారం) ప్రజా పాలన గ్రామ సభ నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా హాజరై సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు మల్లి నరేష్ అన్నారు. బుధవారం నవతెలంగాణతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అర్హులైన లబ్ధిదారులకోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామ అధ్యక్షులతో పాటు నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. రేషన్‌కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగు తుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రతి విషయాన్ని భూతద్దంతో చూసి ప్రజలకు ఉపయోగ పడే పనులను విమర్శిం చడం సరికాదన్నారు.

ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకలకు కల్పన



నవతెలంగాణ-సుబేదారి

ఈ సంవత్సరం ఢిల్లీలో నిర్వహించబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలకు హనుమకొండ జిల్లా నుండి మహిళా పారిశ్రామిక వేత్త గా ఎదిగి సిఆర్పిగా వివిధ రాష్ట్రాల్లో పేదలకు సేవలు అందించి ఎంతోమంది కి ఆదర్శంగా నిలిచిన దాసరి కల్పన కు సెర్ప్ తరపున ఆహ్వానం లభించింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఎంపికైన మహిళలతో చర్చించిన అనంతరం గౌరవ కేంద్ర మంత్రివర్యులతో చర్చించే అవకాశం తెలంగాణ రాష్ట్రం తరపున మన హనుమకొండ జిల్లా నుండి కల్పన కు లభించడం మనందరికీ గర్వకారణం. ఇలాంటి మరెన్నో అద్భుతమైన అవకాశాలు భవిష్యత్ లో మన మహిళలకు రావాలని, దేశంలోని ఎందరో పేద మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ, ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని హనుమకొండ జిల్లా డిఆర్డిఏ (ఐబి) డిపిఎం ఎం.అనిల్ కుమార్ కోరారు.

టీయూడబ్ల్యుజే హెచ్-143లో ముగ్గురికి చోటు

నవతెలంగాణ-కమలాపూర్

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్-143) హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా కమలాపూర్‌కు చెందిన ముగ్గురికి చోటు లభించినట్లు యూనియన్ రాష్ట్ర కోశాధికారి యోగానంద్ బుధవారం తెలిపారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అందులో భాగంగా కమలాపూర్ మండలానికి చెందిన వారికి చోటు దక్కింది. బాలసాని దేవేందర్ గౌడ్ ఉపాధ్యక్షుడు, గట్టు రఘు గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి, ఒస్కుల డేవిడ్, కూనూరి రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు యూనియన్ రాష్ట్ర కోశాధికారి, ఎన్నికల అధికారి యోగానంద్ ప్రకటించారు.హన్మకొండ జిల్లా కమిటీని నియమించిన రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతిసాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీహెచ్ సుధాకర్ , రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్ నారాయణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సియస్ఐ బిజెయం ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సామ్ జార్జ్, ప్రిన్సిపాల్ లిబియా, ఉపాధ్యాయులు అనిల్కుమార్, రాజన్న, రాజునాయక్, ప్రవళిక, శైలజ, విజయ్, సామెల్, బెన్నాజీ, ఉమ, శతి, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లీ, కుమారుడు అదృశ్యం

నవతెలంగాణ-ఆత్మకూరు

తల్లి, కొడుకు అదశ్యమైన ఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ ఆర్.సంతోష్ తెలిపిన వివరాలు ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన వడ్డేపల్లి కిరణ్, మాధవి దంపతులకు సాయితేజ్ (11) అబ్బాయి ఉన్నాడు. కిరణ్ ఈనెల 4న నిజామాబాద్‌లో బైక్‌పై నుండిపడి గాయాలు కావడంతో అనారోగ్య కారణంగా తన సొంత ఊరైన ఆత్మకూరుకు చికిత్స నిమిత్తం వచ్చాడు. మంగళవారం చికిత్స నిమిత్తం కిరణ్ వరంగల్ ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళాడు. అనంతరం మాధవి తన కొడుకు సాయితేజ్ సాయంత్రం కిరాణ షాపు కు వెళ్ళొస్తామని వెళ్లి ఎంత సేపటికి తిరిగి రాకపోవడంతో ఊరంతా వెతికినా వారి ఆచూకీ లభించక పోవడంతో పోలీసుస్టేషన్‌లో వడ్డేపల్లి కోటయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అర్హులకు పథకాలు అందేలా చూస్తాం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తి,వరికోల్‌లో బుధవారం గ్రామ సభలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ నడికుడ మండల సమన్వయ కమిటీ సభ్యులు హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు పాడి ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, రాయపర్తి ఎంపిటిసి పర్నెం శ్రీలత మల్లారెడ్డి, రాయపర్తి గ్రామ కమిటీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, వరికోల్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, నడికుడ మండల యూత్ ప్రధాన కార్యదర్శి దొగ్గెల వినయ్, మధుకర్, అశోక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిఎస్‌యు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-శాయంపేట

ఇమ్మి డిమేట్ పస్ట్ స్టేట్ చైర్మన్ బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్ కట్కూరి దేవేందర్ రెడ్డి గారు బహుజన స్టూడెంట్స్ యూనియన్ నూతన క్యాలెండర్ నీ ఆవిష్కరించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో విద్యార్థి సంఘ నాయకుల పాత్ర అవసరమని అన్నారు విద్యార్థులను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో తీసుకెళ్లేందుకు విద్యార్థులు సంఘాల కషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

ఎండీఎం బిల్లులు చెల్లించాలని వినతి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలంలోని ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శాయంపేట ఎంఈఓ భిక్షపతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామ్మూర్తి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం సరైన సమయంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు. పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియర్ మండల అధ్యక్షురాలు మామిడి రాదమ్మ, దానికి చేవక, మామిడి స్వహస తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ను అభినందించిన ఏసీపీ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారంకు చెందిన ఓర్సు రాజు దంపతుల కుమారుడు ఓర్సుధన్విక్ తండ్రి మందలించాడని ఆత్మచేసుకోవడానికి వెళ్ళగా కుటుంబ సభ్యులు 100కు డయల్ చేయగా ధన్విన్ను కాపాడారు. కొత్తగట్టు సింగారంలో ఓర్సు రాజు తనకు కుమారుడు ధన్విక్కు చెప్పినట్టు వినడంలేదని మందలించడంతో మంగళవారం అర్ధరాత్రి తర్వాత ధన్విన్ ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటానని ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయాడు. భయపడిన కుటుంబ సభ్యులు డయల్ 100కు కాల్ చేయగా పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీనివాస్ నవీన్లు వెంటనే స్పందించి కొత్తగట్టు సింగారం గ్రామానికి వెళ్లి లోకేషన్ ఆధారంగా టెక్నికల్ టీం సహాయంతో చట్టుపక్కల వెతికి ధన్విక్కు వెతికారు పోలీసులు ధన్విక్కు కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రు లకు అప్పంగించారు. యువకున్ని వెతికి తల్లిదండ్రులకు అప్పగించిన కానిస్టేబు ల్స్ శ్రీనివాస్ నవీన్లను వరకాల ఏసిపి సతీష్, సిఐ రంజిత్, ఎస్సై పరమేష్ ను అభినందించారు.

గంజాయి సేవిస్తున్న వ్యక్తుల అరెస్ట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

గంజాయి సేవిస్తున్న 5గురు వ్యక్తులను కాకతీయ యూనివర్సిటీ పోలీస్ లు బుధవారం అరెస్ట్ చేశారు. హన్మకొండ పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గాదె ఇజ్జె పాల్, బస్కుల భాస్కర్, మదాసి రాఘవ, లావుడ్య నవీన్, శిర్వాటి ఈశ్వర్‌లు 5గురు కలిసి గుండ్ల సింగారం స్మశానవాటికలో గంజాయి సేవిస్తుండగా అరెస్ట్ చేసినట్టు సీఐ సుంకరి రవికుమార్ తెలిపారు.వారి వద్ద నుండి పోలీస్ లు 270 గ్రాముల గంజాయి స్వాధీనం సేసుకున్నారు.వారు ఇట్టి గంజాయిని మహారాష్ట్ర నాగపూర్ నుండి తీసుకుని వచ్చి గుండ్ల సింగారం నందు గంజాయి సేవిస్తున్నారని తెలిపారు.వారి వద్ద నుండి సెల్ ఫోన్లు, గంజాయిని సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవికుమార్ తెలిపారు.

అభ్యంతరాలు ఉన్న దరఖాస్తులను తొలగించండి

నవతెలంగాణ-లింగాలఘణపురం

గ్రామసభల్లో అభ్యంతరాలు వచ్చిన దరఖాస్తులను తొలగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌షేక్ బాషా అధికారుల ఆదేశించారు బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సందర్శించి గ్రామ సభలో జరిగిన అంశాలను పరిశీలించారు ప్రజల ద్వారా గ్రామసభలో అభ్యంతరాలు వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టి రద్దు చేయాలన్నారు ప్రజలు దరఖాస్తులు చేసుకునే హక్కు ఉన్నప్పటికీ గ్రామ సభలో ఆమోదిస్తే తప్ప సంక్షేమ పథకం అమలు చేయలేమన్నారు ఇలాంటి అంశాలను రాద్ధాంతం చేయకూడదని సూచించారు. వీరు వెంట ఎంపీడీవో జలంధర్ రెడ్డి తాసిల్దార్ రవీందర్ అధికారులు ఇందిరామ్మ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

బీసీ యుద్ధభేరిని విజయవంతం చేద్దాం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-సుబేదారి

లక్ష మంది బీసీలతో రాజకీయ యుద్ధభేరి సభను సక్సెస్ చేద్దామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజు యాదవ్ అన్నారు.ఫిబ్రవరి 2 వ తేదీ వరంగల్ జిల్లా ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్లో లో నిర్వహిస్తున్న బీసి రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభ ప్రాంగణాన్ని బుధవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి బీసీ నేత, విద్యావేత్త, సంగంరెడ్డి సుందర్ రాజు యాదవ్ , బీసీ నేతలు, కుల సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెలికాప్టర్ ల్యాండింగ్,బహిరంగ సభకు పెద్ద ఎత్తున వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సభ నిర్వహించుకునేందుకు తగిన చర్యలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు ఈగ మల్లేశం, టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్ యాదవ్ ,వట్టే జానయ్య యాదవ్ , అశోక్, శ్యామ్ యాదవ్ సూర్యరావు సంపత్ వంగ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొందరిలో ఉత్సాహం... మరికొందరిలో ఆందోళన





నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26న ప్రారంభించనున్న పథకాల లబ్ధిదారులను ఎంపికలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభలు మండలంలో బుధవారం అధికారులు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలోని సూరారం, పెంచికలపేట, కోతుల నడుమ, వీర నారాయణపూర్, ఆరేపల్లి, గుంటూరు పల్లి, చింతల పల్లి, ఇంద్రనగర్ గ్రామాల్లో ఆయా గామాల స్పెషల్ ఆఫీసర్స్, మండల అధికారుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రారంభించనున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను ప్రకటించడంతో పాటు నూతనంగా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. లబ్ధిదారుల లిస్టులో తమ పేరును చూసిన గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రానివారు ఆందోళనచేశారు. గ్రామసభల్లో అధికారులు మాట్లాడుతూ ఎవరూ నిరుత్సాహ పడవద్దని సంక్షేమ పథకాలు నిరంతరాయంగా ప్రజలకు అందుతాయని వాటికి కాలపరిమితి లేదని లిస్టులో పేరు లేని అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, నాయకులు సంతాజి, అంబాల శ్రీకాంత్, సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసిల్దార్ జగత్ సింగ్, ఎంపీఓ రవిబాబు, ఎంఈఓ సత్యనారాయణ, ఏవో రాజ్ కుమార్, డీటీ భద్రునాయక్, ఏఈలు సుభాష్ రెడ్డి, పావని, పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు అంబాల రమేష్, రమేష్, ముప్పు శ్రీనివాస్, బచ్చు శ్రీధర్‌రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలకు దరఖాస్తుల వెల్లువ

వేలేరు : వేలేరు మండలంలోని 12 గ్రామాల్లో ఈ నెల 21 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, ఆహారభద్రతకార్డు, ఇందిరమ్మ ఇండ్ల, మంజూరు కోసం ప్రజా పాలన గ్రామసభలు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 21 నుండి మండలంలో జరుగుతున్నాయి. 22న కమ్మరి పేట్, మల్లికుదుర్ల, శాలపల్లి, వేలేరు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు, నేడు పీచర షోడశ పల్లి, చింతలతండా, లోక్య తండ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నారు. బుధవారం కమ్మరిపేటలో జరిగిన గ్రామసభలో గతంలో ప్రజా పాలనలో దరకాస్తు చేసుకున్న 202 దరఖాస్తులలో ముగ్గురివి ఉద్యోగస్తులు కావడంతో 199 ధరఖాస్తుల జాబితా చదివి వినిపించారు. ప్రత్యేక అధికారి డాక్టర్ రణధీర్ రెడ్డి, క్లస్టర్ ఆఫీసర్ మొగిలిచర్ల చంద్రమౌళి, ఆర్ఐ హేమానాయక్ గ్రామ కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొని గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ రణధీర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపికకు గతంలో జరిగిన ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం రేషన్ కార్డ్ కలిగి అర్హత ఉన్న ఉన్న వారిని సర్వే చేయడం జరిగిందని ప్రాథమికంగా వారి జాబితాను చదివి వినిపించడం జరిగిందన్నారు. బుధవారం జరిగిన కమ్మరిపేట గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లకు 44, ఆత్మీయ భరోసాకు 21 , ఆహార భద్రత కార్డుకు 42 దరఖాస్తులు కొత్తవి వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు వ్యవసాయ భూమి, ఇల్లు లేని ప్రజలకు మొదటి ప్రాధాన్యత కల్పించి ఎంపిక చేయాలని డిమాండ్ చేయడం పలు గ్రామసభలలో ప్రత్యక్షంగా కనిపించింది.

వార్డు సభల్లో ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, అన్ని మండల, వార్డు స్థాయి క్లస్టర్ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన గ్రామ/వార్డు సభల నిర్వహణ ప్రక్రియపై జూమ్ మీట్ (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి విశేషమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేలో సేకరించిన ప్రకారం లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి, వినిపించడం జరుగుతుందని, ఇది తుది జాబితా కాదని, కేవలం ముసాయిదా నివేదిక మాత్రమేనని అర్హులు గ్రహించాలన్నారు. ఈ లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగుతుందని, అనవసరమైన ఆందోళన చెందవద్దని, ఇంకా ఎవరైనా పేర్లు లేనివారు ఉంటే ఈ గ్రామ/వార్డు సభల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఒకవేళ ఎవరైనా ఈ గ్రామ/వార్డు సభలకు హాజరు కాలేకపోతే ఎంపిడిఓ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించవచ్చనే పూర్తి వివరాలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సభలను మరింత అంకితభావంతో నిర్వహిస్తూ ఈ నాలుగు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్ళాలని, సమస్యాత్మక గ్రామాలు/వార్డుల్లో ప్రత్యేక దష్టి సారించాలన్నారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ/వార్డు స్థాయిలో సమయానుగుణంగా జరిగేలా చూడాలన్నారు. ఈ సభలను ప్రారంభించే ముందు ఖచ్చితంగా ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని చదివి, వినిపించాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ ల ద్వారా కొత్త దరఖాస్తులను, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించాలని వెల్లడించారు. రైతు భరోసా సర్వే అర్హుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితా, రేషన్ కార్డులకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల జాబితా, మీ-సేవా దరఖాస్తుల జాబితా, సర్వే పరిశీలనలో లబ్ధిదారుల ముసాయిదా జాబితా, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబితా, ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను ఈ సభలలో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, ఏ ఒక్క జాబితాలో కూడా తప్పులకు తావులేకుండా సరిచూసుకోవాలన్నారు. ఈ జూమ్ మీట్ సమీక్షలో జెడ్పీ సీఈవో మాధురీ షా, జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, డీసీఎస్ఓ సరస్వతి, డీఏఓ రామారావు నాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, క్లస్టర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణి కృష్ణవేణికి అండగా కేటీఆర్

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన పారా త్రో బాల్ క్రీడాకారిణి మాచర్ల కష్ణవేణి, కంబోడియాలో మార్చి 28 నుండి 30 వరకు జరగబోయే ఆసియన్ పారా త్రో బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి ఎంపికైన విషయం తెలిసిందే. క్రీడా పోటీల్లో పాల్గొనడానికి కుటుంబ అర్థిక పరిస్థితి బాగోలేక పలుమార్లు వేడుకుంది. కాగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈమేరకు తనకు సాయం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. క్రిష్ణవేణీ ప్రతిభను అభినందించారు. మరింత విజయాన్ని సాధించాలని ఆకాంక్షించినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ నియోజకవర్గ కేంద్రంలో విలేకరులకు తెలిపారు. అలాగే సామాజిక కార్యకర్త బొల్లెపాక రాజేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, ఎన్ఆర్ఐ హరీష్ రెడ్డి సహకారంతో క్రీడాకారిణి కంబోడియా వెళ్లేందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని హైదరాబాద్‌లో కేటీఆర్ చేతుల కష్ణవేణికి అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, బొల్లెపాక రాజేష్, గ్యారంపల్లి శివాజీ, పెసరు రమేష్, సంపత్, బొల్లెపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తమకు న్యాయం చేయాలని వేడుకోలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తమకు భూమిని విక్రయించిన వ్యక్తే.. అదే భూమిని ఇతరులకు విక్రయించి, డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ, మరొక్కసారి డబ్బులు అడిగితే చంపేస్తానని బెదిరిస్తున్నాడని చేర్యాల ప్రాంతానికి చెందిన పెద్ది రమేష్, తేరాల రాజు అనే వ్యక్తులు విన్నవించారు. బుధవారం చిల్పూర్ మండలకేంద్రంలో బాధితులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిల్పూర్ మండలం శ్రీపతి పల్లి రెవెన్యూ పరిధిలో గల 61సి, 66, 67/ఏ, 69, సర్వే నంబర్లలో 17.3 ఎకరాల విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూమిని, అదే గ్రామానికి చెందిన ఓవ్యక్తి వద్ద ఎకరానికి 11లక్షల చొప్పున కొనుగోలు చేసి డబ్బులు చెల్లించి పెద్ది రమేష్, తేరాల రాజు, పెద్ది అంజయ్య కలిసి తమ పేరిట 6292 డాక్యుమెంటుతో జీపీఏ రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని తెలిపారు. వ్యాపార నిమిత్తం సదరు వ్యక్తికి మార్కెట్ ధరతో అమ్మిపెట్టాలని, సమయం కోరడంతో, తానే కౌలు చెల్లిస్తామని ఒప్పుకుని తమకు తెలియకుండానే ఇతరులకు విక్రయించినట్లు వాపోయారు. కాగా విషయం తెలుసుకొని తమ ప్రమేయం లేకుండా ఎలా విక్రయించావని నిలదీయడంతో కొద్ది డబ్బులు చెల్లించి, మిగిలిన కోటి10 లక్షలు ఇస్తానని నమ్మబలికినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా చెప్పులు అరిగేలా తిరుగుతున్న డబ్బులు ఇవ్వడం లేదని అన్నారు.

పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు.

పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తెలంగాణ సాంస్కతిక సారథి కళాకారులు పిలుపునిచ్చారు. బుధవారం స్టేషన్ ఘనపూర్‌లో కళాకారులు బస్టాండ్ ఆవరణలో ప్రత్యేక కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ప్రయాణికులకు తమ ఆటపాటల ద్వారా గురుకుల పాఠశాలల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పిన్నమల్ల (గద్దర్) సాంబయ్య,

ఎడవెల్లి విజయ, గడిపె బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బావండ్లపల్లి చిరంజీవి, బొమ్మెర రవి, ముక్కెర సంపత్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నిసార్లు దరఖాస్తు చేస్తే ఇస్తరయ్యా...!?

ప్రజాపాలన గ్రామసభల్లో లబ్ధిదారుల అసహనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వం అందించే పథకాలకు ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకుంటే ఇస్తారూ...? అయ్యా..! అని మండలకేంద్రంలో మేజర్ గ్రామపంచాయితీ ఆవరణలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారులు అసహనానికి గురై ఓవ్యక్తి నేరుగా దరఖాస్తు ఫారంను అధికారులపై విసిరేశారు. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి క్షేత్రస్థాయిలో సమావేశం, విచారణ జరిగింది. బుధవారం పలు పంచాయతీల పరిధిలో గ్రామ సభలు నిర్వహించగా రసాభాసగా మారాయి. పలుచోట్ల అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారుల పేర్లు లిస్టులో రాకపోవడంతో అధికారులపై తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. కొందరూ మహిళలలైతే తాము దిక్కు మొక్కు లేక జీవనం దుర్భరంగా తయారయ్యిందని, ఉన్నోళ్లకే, భూములు, పలుకుబడి, రాజకీయ అండదండలు ఉన్నవారి పేర్లు లిస్టులో వచ్చాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎంపిక పారదర్శకంగా జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొక తప్పదని గ్రామసభలో అధికారులను హెచ్చరించారు.

31న హైదరాబాద్‌కు కార్మికులు తరలిరావాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఈనెల 31న హైదరాబాదులో ని అంజయ్య భవన్ లో జరిగే సభకు తెలంగాణ వ్యాప్తంగా 10 రంగాల కార్మికులు తరలి రావలని టిబిఎస్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షుడు తుడి అంజయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు జెర్రిపోతుల రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో తుడి అంజయ్య, రాస మల్లు కొమురయ్యలు మాట్లాడారు. కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు వ్యక్తులకుఅప్పగించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, రాసమల్లు కొమరయ్య, రాజకుమార్ పాల్గొన్నారు.

చోరికి పాల్పడిన దొంగ అరెస్ట్



నవతెలంగాణ-నయీంనగర్

తాళం వేసి వున్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడిన దొంగను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ సంబందించి సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ కరక్కాయల గూడెం చెందిన సన్నిధి ఆంజనేయులు (అంజి) రోజువారీ కూలిగా పనిచేసేవాడని, సులభంగా డబ్బు సంపాదించాలనె ఉద్దేశంతో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో తాళం చేసి వున్న ఇంటిలో 5గ్రాముల బంగారు, 61గ్రాముల వెండి ఆభరణాలు, రూ. 60వేల నగదును చోరి చేసాడని, నిందితుడు గతంలోను పలుమార్లు చోరీలకు పాల్పడటంతో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారని అన్నారు. బుధవారం మరోమారు చోరీ చేసేందుకు హంటర్ రోడ్డులోని సిఎస్ఆర్ గార్డెన్స్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుతూండగా పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని పోలీసుల ఎదుట అంగీకరించాలని అన్నారు. అరెస్ట్ చేసిన నిందితుడి నుండి సుమారు రూ.50వేల విలువ గల 5 గ్రాముల బంగారు, 61గ్రాముల వెండి స్వాధీన పరుచుకున్నామని తెలిపారు.

విలీన గ్రామాల అభివృద్ధికి కృషి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-హసన్‌పర్తి

విలీన గ్రామాల అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్, గుండ్ల సింగారం,1వ డివిజన్ లోని పెగడపల్లి, ముచర్ల, పలివెల్పుల గ్రామాలలో 3 కోట్ల 31లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో సీసీ రోడ్ లు,డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్,పాక్స్ చైర్మన్ లు మెరుగు రాజేష్,గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి,పొన్నాల రఘు, మార్త రవీందర్, పాలం అనిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చౌటుపర్తి గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గూడెం శంకరయ్య తల్లి గూడెం నర్సవ్వ కొద్దిరోజుల క్రితం మతిచెందగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కుమారస్వామి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు సాంబశివరెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

తెలుపు టీ షర్ట్ ధరించి మద్దతు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వివక్షతకు నిరసనగా టీ షర్టు ధరించండి - మద్దతు పలకండి అన్న పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్ తన అనుచరులతో కలిసి తెల్లని టీ షర్టు ధరించి బుధవారం మద్దతు పలికారు. సామాన్యుల హక్కుల పరిరక్షణకు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వివక్షకు వ్యతిరేకంగా, నానాటికి పెరుగుతున్న ఆర్థిక అసమానతలను ప్రారదోలుదాం రండి, సామాజిక సమానత్వం కోసం పోరాడుదాం అన్న కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, భావి ప్రధాని రాహుల్ గాంధీ తెల్ల టీ షర్ట్ ధరించండి అన్న ఉద్యమానికి మద్దతుగా జనగామ పట్టణములో ఒక కార్యక్రమానికి టీ షర్ట్ లు ధరించి సంఘీభావం తెలిపారు.

అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-సుబేదారి

అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని 49 డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక రామాల యంలో డివిజన్ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడానికి దరఖాస్తులు స్వీకరించారు. ఇంతకు ముందు ప్రజా పాలన, సమగ్రసర్వేలో అందిన దరఖాస్తుల లిస్టును ప్రదర్శన నిర్వహించారు. బుధవారం కొత్తగా 438 రేషన్ కార్డు దరఖాస్తులు,156 ఇందిరమ్మ ఇండ్ల కు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.పాతవి ప్రజాపాలనలో 90 రేషన్ కార్డుల దరఖాస్తులువి,ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి 1169 సర్వేపూర్తి చేసినవాటి లిస్ట్ ప్రకటించడం జరిగింది. 49 డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన అందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఈ దరఖాస్తుల ప్రక్రియ నిరంతర ప్రక్రియను అన్నారు. ఇక్కడ ఇవ్వని వారు కాజీపేట ఎమ్మార్వో ఆఫీస్ లో, గాని కాజీపేట మున్సిపల్ సర్కిల్ ఆఫీసులో గాని, డివిజన్ ఆఫీసులో గాని అందజేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కష్ణా రావు, నాయకులు సమద్, దరఖాస్తు దారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యసేవలు



నవతెలంగాణ-నక్కలగుట్ట

న్యూశాయంపేట సమీపం హంటర్‌రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్యసేవ లు అందిస్తూ రోగుల విలువైన ప్రాణాలను కాపాడుతున్నట్లు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ జోగు, క్రిటికల్ కేర్ డాక్టర్ లక్ష్మీదీపక్, డాక్టర్ ప్రదీప్ రాజన్న కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్, ఫిజీషియన్ డాక్టర్ అరుణ్‌కుమార్‌లు పేర్కొన్నారు. బుధవారం ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల రవి, వెంకన్న అనే ఇద్దరు వ్యక్తులు గడ్డిమందుసేవించి అపస్మారక స్థితికి చేరుకోగా కుటుంబీకులు మెడికవర్‌కు తీసుకు రావడంతో అనుభవజ్ఞులైన డాక్టర్స్ ప్రాణాలను కాపాడారన్నారు. మందు తాగిన తర్వాత 6 గంటల వ్యవధిలోపు తీసుకొనిరాగలిగితే మా వైద్య బృందం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లాలో విజయవం తంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జి. సంధ్య రాణి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణకు వివిధ కార్యక్రమా ల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సంబంధించిన వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్‌రెడ్డి, ఉమారాణి, డీఆర్‌వో విజయలక్ష్మి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి పథకాలు వర్తిస్తాయి..

● కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాలను ఈ నెల 26 నుంచి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులందరికీ వర్తిస్తాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇదో నిరంతర ప్రక్రియ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు. మండలం కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనాలుగు సంవత్సరాల నిరంతర ప్రక్రియలో భాగంగా ప్రతి ఒక్క లబ్ధిదారునికి పథకాలు చేరుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగాల రవీందర్, జుట్టుకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

● 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర

నవతెలంగాణ-కాశిబుగ్గ



అర్హులైన ప్రతి ఒక్కరికి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు అందిస్తామని గ్రేటర్ వరంగల్ 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అన్నారు. బుధవారం 20వ డివిజన్ పద్మానగర్ లోని పద్మశాలిభవన్‌లో ప్రజా పాలన వార్డు సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందుతాయన్నారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది రాజు, నవీన్, ధర్మ సింగ్, సందీప్, నితిన్ కాంగ్రెస్ నాయకులు మామిళ్ల లావణ్య, తోట బాలరాజు, జన్ను వేణు, బూర నటరాజ్, మార్త ఆంజనేయులు, మహమ్మద్ ఫయాజుద్దీన్, హబీబ్ పాషా, శివ ప్రసాద్, చంద్రశేఖర్, స్వరాజ్, కొంరయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పోషణ ఆడిట్

నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం పీఎం పోషణ ఆడిట్ నిర్వహిస్తున్న నేపథ్యంలో వరంగల్ జిల్లాలో 20 నుండి 24 పాఠశాలలు ఎంపిక చేసి ఆ పాఠశాలలో సెస్ ఆధ్వర్యంలో ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని అశోక్ నగర్ జడీహెచ్‌ఎస్ పాఠశాలలో పీఎం పోషణ ఆడిట్ నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీదేవి, మండల పరిశోధన అధికారి మల్లారెడ్డి, ఇన్వెస్టిగేటర్ ఏసుబాబు, శృతి, తిరుపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళాలు అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని గోపనపల్లి శ్రీదూడల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణంలో భాగంగా గ్రామానికి వాస్తవ్యులు బోయిని ఐలయ్య-రేణుక దంపతులు ఆలయ పునర్నిర్మాణానికి రూ.20,116, అలాగే బెల్లం కుమారస్వామి- సుజాత, ఐలయ్య-దేవేంద్ర రూ.30,116, అలాగే బెల్లం కుమారస్వామి- స్వరూప దంపతులు రూ.10,116, అదే గ్రామానికి చెందిన రాజబోయిన వెంకన్న-లక్ష్మీ దంపతులు రూ.5,116, కాసు దేవేందర్-లక్ష్మీ దంపతులు 20116, బోయిని అనిల్-రేవతి, హరీష్ రాజ్-వినశ్రీ దంపతులు రూ.12,116 విరాళాలు అందజేసినట్లు చైర్మన్ బెల్లం రాధికరాజు తెలిపారు.

సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని ఏనుగల్లు, చౌటపల్లి గ్రామ పరిధిలోని మహిళా సంఘాలకు సోలార్ (కుసుం)ప్రాజెక్ట్ నిర్మాణం కోసం బుధవారం అడిషనల్ డీఆర్‌డీవో రేణుక, రెడ్‌కో డీఎం మహేందర్ రెడ్డి తదితరులు కలిసి ప్రభుత్వ భూమిని పరిశీలన చేశారు. ఈ కార్యక్రమం డీపీఎం భవాని, ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి, సీసీలు సుధాకర్, రవీందర్ రాజు, సర్వేయర్, వీవోఏ లు యాకస్వామి రేణుక, శిల్ప, శ్రీదేవి, రజిత, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

● ఎఐకేఎఫ్ నిరసన

నవతెలంగాణ-సంగెం

యాసింగి సీజన్‌లో రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఎఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ. ఇస్మాయిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కమిటీ కన్వీనర్ గోనె రామ్‌చందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో రౌతు శ్రీనివాస్, యార సంపత్, జక్కా అశోక్, ఎర్ర రాజు, జక్క మల్లయ్య, సోమిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.


దేవేందర్‌రావుకు ఆర్‌డీఎఫ్ అధినేత పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు అత్త గుండారపు అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం ఆర్‌డీఎఫ్ విద్యా సంస్థల అధినేత ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కల్లెడ గ్రామ పెద్దలు సంపెల్లి దేవేందర్‌రావు, సంపెల్లి వెంకటేశ్వర్‌రావు, దొమ్మాటి కొమురయ్య, బోనగిరి దుర్గేష్, ఏనుగల్లు గ్రామస్తులు తక్కలపల్లి సంపత్‌రావు, గుండారపు సతీష్ రావు, మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ ఉడత బోయిన కృష్ణ, గడ్డం శేఖర్, గిద్దె దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాసాని భాస్కర్, మాసాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చల్లా పరామర్శ..

నవతెలంగాణ-సంగెం



మండలంలోని మొండ్రాయి గ్రామ బిఆర్ఎస్ నాయకులు, యాదవ సంఘం అధ్యక్షులు చెవ్వ రవీందర్ తండ్రి చెవ్వ చిన్న స్వామి ఇటీవల మృతిచెందగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈసందర్భంగా మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, కొనకటి మొగిలి, బాబు కొమ్మాలు, మెరుగు వీరేశం, కక్కెర్ల సదానందం, కుమారస్వామి, పెండ్లి పురుషోత్తం, రాజేష్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు రవికుమార్ సేవలు మరువలేనివి

● మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర:



ఉపాధ్యాయుడు రవికుమార్ అందించిన సేవలు మరువలేనివని మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. పెద్దవంగర ఎక్స్ రోడ్డు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ ఆయన ఇటీవల గుండెపోటుతో మృతి చెందారనానరు. ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థులకు కుర్చీలు, ఫ్యాన్, ప్లేట్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రవికుమార్ నేడు మన మధ్యలో లేకపోవడం బాధాకరమని, ఆయన పాఠశాల బలోపేతానికి అందించిన కృషి ఎనలేనిదన్నారు. అనంతరం డిప్యూటేషన్‌పై పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు రంజిత్‌కుమార్‌కు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ ఈదురు రమా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ దాతలు తులసీరామ్, సాయిరాం, రంజిత్ కుమార్, ఉపాధ్యాయులు సురేష్, సౌభాగ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూస్వాములకే ఆత్మీయ భరోసా..!



● పక్కదారి పట్టనున్న ఆత్మీయ భరోసా స్కీం..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూమి లేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీంతో కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పించనుంది. ఈస్కీమ్‌ను జనవరి 26 నుంచి ప్రారంభించనుండగా ఏడాదికి రెండు విడతల్లో రూ.12వేలు జమ చేయనున్నది. ఈస్కీంకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తుండగా లబ్ధిదారుల ఎంపికలో భూస్వాములకే ఈస్కీం వర్తించేవిధంగా ఉంది. సుమారు పది లక్షల కుటుంబాలను ప్రభుత్వం అర్హులుగా గుర్తించినట్లు సమాచారం. వ్యవసాయ భూమి లేకుండా, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న వారు ఈస్కీంకు ఎలిజిబుల్‌గా ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఉపాధి హామీలో సంవత్సరానికి కనీసం 20 రోజులు పని చేసి ఉండాలనే నిబంధన పెట్టింది. అందు కనుగుణంగా లబ్ధిదారుల ఎంపికను గ్రామ సభలో నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

లబ్ధిదారులు ఎంపికలో అవినీతి...

మండలంలో వివిధ గ్రామాల్లో జరుగుతున్న గ్రామసభలలో ఆత్మీయ భరోసా స్కీం ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండి ఉన్న వారిని ఎంపిక చేస్తున్నారు. కాని ఒక కుటుంబంలో కుటుంబ పెద్దకు భూమి ఉండి అతని కుమారులకు భూమి లేకపోవడంతో వారిని కూడా ఆత్మీయ భరోసా స్కీంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. భర్తకు ప్రభుత్వ ఉద్యోగం ఉండి భార్య పేరు మీద ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉండడంతో వారి పేరు మీద భూమి లేకపోవడంతో వారిని కూడా ఆత్మీయ భరోసా స్కీంలో లబ్ధిదారులను గుర్తిస్తున్నారు. దీంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరకుండా భూస్వాములకే ఆత్మీయ భరోసా స్కీం లిస్టులో పేర్లు వస్తున్నాయని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపి స్తున్నారు.

భూమిలేని నిరుపేదలకు లబ్ధి జరగాలి



గ్రామాల్లో జరుగు తున్న ప్రజాపాలన సమా వేశాల్లో ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులలో అనర్హులకు లిస్టులో పేర్లు వస్తున్నాయి. నిజమైన లబ్ధిదారులకు ఆత్మీయ భరోసా స్కీం, రేషన్ కార్డులు అందే విధంగా అధికారులు సర్వే చేసి ఎంపిక చేయాలి..

-ఎండీ. యాకూబ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

కాంగ్రెస్ నాయకులకే ఆత్మీయ భరోసా.



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీంలో అనర్హులకు లిస్టులో పేర్లు వస్తున్నాయి. ఇందులో అధికార పార్టీ నాయకులకు పథకం అందే విధంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు భూమిలేని నిరుపేదలకు పథకం వర్తించే విధంగా సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అధికార పార్టీ నాయకులు తండ్రి పేరు మీద భూమి ఉండి కొడుకులకు భూమి లేదని, ఆత్మీయ భరోసా స్కీంలో పేర్లు చేపించుకుంటున్నారు. ఇప్పటికైనా సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి..

-కొండ వెంకన్న, టీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు హరిపిరాల

లక్ష డప్పులు వేయి గొంతుకలను విజయవంతం చేయండి..

● ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోలేపాక ఎల్లయ్య

నవతెలంగాణ-మరిపెడ

లక్ష డప్పులు వేయి గొంతుకలను ఐక్యం చేసే విధంగా ఎమ్మార్పీఎస్ చరిత్రలో గుర్తింపు ఉండే విధంగా హైదరాబాద్‌లో జరుగేప సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మరిపెడ, చిన్న గూడూరు మండలాల ఇన్‌ఛార్జ్ పోలె పంగు ఎల్లయ్య అన్నారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక సీతారాంపురం కాలనీలోఎమ్మార్పీఎస్ మరిపెడ మండల అధ్యక్షులు ఐనాల వెంకన్న అధ్యక్షతన మూడో వార్డులో లక్ష డప్పులు వేల గొంతుకలను విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పోలేపాక ఎల్లయ్య మాదిగతో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుకలను విజయవంతం చేయడం కోసం ఆయా గ్రామాల నుంచి మాదిగలు, మాదిగ ఉపకులాలు అత్యధికంగా హాజరై మనకు రావాల్సిన వాటాను మనం దక్కించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దూడపాక వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఇరుగు రవి మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు కంచనపల్లి దయాకర్ మాదిగ, ఎంఎస్పీ మండల అధికార ప్రతినిధి జినక స్వామి మాదిగ, భాషిపంగు వెంకటేశ్వర్లు మాదిగ, మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు చింత వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

నవతెలంగాణ-పర్వతగిరి

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ. సాధారణ గురుకుల పాఠశాలలో 2025 - 2026 విద్యాసంవత్సరానికి గాను వివిధ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీసీవో పి.అపర్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశాల దరఖాస్తులకు చివరి తేదీ ఫిబ్రవరి 1 వరకు ఉంటుందని ప్రవేశ పరీక్ష 23 ఫిబ్రవరిన నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మృతుని కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-చెన్నారావుపేట

మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ముత్యం రాజయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేసి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, బోనగిరి సారయ్య, బోనగిరి స్వామి, నాయిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాయకుల చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్ పురం గ్రామానికి చెందిన గోదారి బుచ్చం కుమారుడు గోదారి రాజు ఇటీవల అనారోగ్యంతో ఎబౌతి చెందగా జమాల్‌పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బియ్యం, ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, బాల్లె కొమురయ్య, గోదారి యాకయ్య, గోదారి సంపత్, శామంతుల రమేష్, గోదారి సాయిలు, గోదారి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని కొండూరు గ్రామంలో బుధవారం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈసందర్భం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బి.వర్షిత్‌రెడ్డి, ఆర్‌జేడీగా సంజన, డీఈఓగా సాయి వర్ధన్‌లు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. తదుపరి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యం, రామిరెడ్డి, వీవీ ఆచార్య, సత్యనారాయణ, కటకం రఘు, వెంకటరమణ, శ్యామ్ సుందర్, శ్రీదేవి, అనిత, రాణి, నాగరాజు, బొజ్జ, స్వర్ణ, స్వామి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

● ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ప్రజలకు సూచించారు. ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజురోజుకు కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారన్నారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కాని లేదా మీ సమీప పోలీస్ స్టేషన్‌లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

విలీన సభ గోడ పత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం:

ప్రగతి శీల మహిళా సంఘం రెండు సంస్థల విలీన సభ జనవరి 24న మంచిర్యాలలో జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని వెంకట్రాంపురం దొరన్న స్మారక భవనం ఎదుట గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పద్మ, జిల్లా నాయకురాలు బొల్లం సోమక్క, కొండ సాయమ్మ, కొక్కు లక్ష్మి, యాస పద్మ, సింగు విజయ, బచ్చలి రత్న, కన్నెబోయిన లత, రావుల వెంకటమ్మ, ఎం.లక్ష్మి, కె.సుజాత, సింగు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ఏరియా నిబంధనల ప్రకారమే ప్రభుత్వ పథకాల ఎంపిక జరగాలి

నవతెలంగాణ-కొత్తగూడ



మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనేం సందీప్ కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సువర్ణ పాక వెంకట రత్నం పాల్గొని మాట్లాడారు. ఆదివాసీల అభివృద్ధి కోసం వారి సంస్కృతి , సాంప్రదాయాలకు, హక్కులు, చట్టాలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నందున భారత రాజ్యాంగం ఆదివాసిలకుప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం ఆదివాసీల కోసం ఏజెన్సీ ప్రాంతంలో పొందు పరిచిన చట్టాలను గౌరవించి అర్హులైన ఆదివాసీలను ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సువర్ణ పాక వెంకట రత్నం, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు, వట్టం శ్రీనుబాబు, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు, ఇర్ప రవి, మండల మాజీ అధ్యక్షుడు పూనేం సందీప్‌కుమార్, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు కొత్తగూడ, సిద్దబోయిన కిషోర్, ఆదివాసీ నిరుద్యోగ జాక్ ఉమ్మడి మండల అధ్యక్షుడు, ఈసం శ్రీరాములు, కుంజ సమ్మయ్య, మద్దెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

● స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్‌రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

క్రీడలలో పాల్గొడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని స్నేహ యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో కీర్తిశేషులు నూకల నరేష్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అభినవ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో క్రీడలు ముఖ్యమైనవని, క్రీడలు విద్యార్థి ఎదుగుదలకు, అభివృద్ధికి ఎంతో దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అనంతరావు, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరిష, కాంగ్రెస్ నాయకులు విసారపు శ్రీపాల్‌రెడ్డి, గుండగాని వెంకన్న, అలువాల ఉపేందర్, గంధసిరి భిక్షపతి, గుండగాని వెంకన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బోడగుట్ట తండాలో వైద్యశిబిరం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని పీక్లాతండ శివారు బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసంధ్బంగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. పుట్టుకతో లోపాలు, పోషకాహార లోపాలు, పెరుగుదలలో లోపాలు, (ట్రాన్స్ లైటీస్, సీజనల్ వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని గుర్తించి పీహెచ్‌సీ కేసముద్రం, డైక్ సెంటర్ మహబుబాబాద్‌కి వైద్యం కోసం పంపించారు. ఈ శిబిరంలో వైద్యులు కందుల శివరాం, డొంక సుభాషిణి, ఫార్మసిస్టు సునిల్, సిబ్బంది కె.సుమలత, హెచ్‌ఎం డి.వెంకట్రాం నర్సయ్య, టీచర్ గనె యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ గుగులోతు నీల తదితరులు పాల్గొన్నారు.

శతాబ్ది ఉత్సవ బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-తొర్రూరు



ఈనెల 25న మహబూబాబాద్ కేంద్రంలో నిర్వహించు శతాబ్ది ఉత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన సీపీఐ మండల ముఖ్య నాయకుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు తో కలిసి మాట్లాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాట నేత కామ్రేడ్ తీగల సత్యనారాయణ రావు మాజీ ఎమ్మెల్యే విగ్రహావిష్కరణ సీపీఐ ఆఫీస్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, మహబూబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, ఎంపీ బలరాం నాయక్ పాల్గొంటారని తెలిపారు. ఈమహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ భిక్షపతి, సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్ కుమార్, బూరుగు యాదగిరి, మందపురి శ్యామ్, ముద్రబోయిన వెంకన్న, గణపురం లక్ష్మణ్, గూడేలి ఎల్లయ్య, సైరెట్ నరసింహారెడ్డి, యాకయ్య చంద్రయ్య, మల్లయ్య, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా వెంకన్న ఎన్నిక

నవతెలంగాణ-తొర్రూరు

ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ యూనియన్ సమావేశంలో రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడిగా డివిజన్ కేంద్రమైన తొర్రూర్‌కు చెందిన అర్వపల్లి వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 మున్సిపాలిటీల నుండి ఎంపిక చేయబడ్డ ప్రతినిధులు 300 మంది హాజరయ్యారు. ఈ మహాసభలో మున్సిపాలిటీ వర్కర్స్ తరపున సమస్యలపై పోరాటానికి 29 మందితో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అందులో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అర్వపల్లి వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆఫ్రా

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండల కేంద్రంలో 9వ తరగతి చదువుతున్న ఎండీ. ఆఫ్రా ఇంగ్లీష్ లాంగ్వేజ్‌టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎలోకోషన్ పోటీలలో జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈసందర్భంగా ఆఫ్రాను డీఈవో రవీందర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయ బృందం ఆఫ్రాను అభినందించారు.

ఒలంపియాడ్‌లో నమితకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా ఏంజెల్ హైస్కూల్ నందు నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని నమిత క్లైమేట్ చేంజ్ అనే అంశంపై అనర్గళంగా తన సందేశాన్ని అందించిందని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈపోటీలో ప్రథమ స్థానం పొందడం గర్వ కారణంగా ఉందన్నారు. మా పాఠశాల ఉపాధ్యాయులు అన్నివేళలావారి వంతు సహాయం అందించడం కోసం ఎల్లప్పుడు ముందంజలో ఉంటారన్నారు. నమితకు గైడ్‌గా తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు వీరేశం, ఉపాధ్యాయులకు నమితకు, పాఠశాల తరఫున అభినందనలు తెలిపారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేయాలి

నవతెలంగాణ-గార్ల:

ప్రజా పాలనలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తహశీల్దారు రవీందర్, ఎంపీడీవో మంగమ్మలు అన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం అందించనున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకై మండలంలోని పుల్లూరు, సీతంపేట, ముల్కనూరు, రాంపురం గ్రామాలలో బుధవారం జరిగిన గ్రామసభలలో వారు మాట్లాడారు. ప్రస్తుతం జాబితాలో పేర్లు రాని వారు అయా గ్రామ సభలలో మళ్ళీ దరఖాస్తులు అందించాలని ప్రజలకు సూచించారు.

సీతంపేట, ముల్కనూరులో ప్రజల అందోళన

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం గ్రామ సభలలో ఏకపక్షంగా అర్హులైన వారిని కాకుండా అనర్హుల పేర్లను ఎంపిక చేస్తుందని సీతంపేట, ముల్కనూరు గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన గ్రామసభల్లో ప్రజలు అధికారులను నిలదీశారు.ఎంతోకాలంగా ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారుల పేర్లు గ్రామ సభలో రాకపోవడం అన్యాయమని, వెంటనే లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి న్యాయం చేయాలని సీతంపేట మాజీ ఎంపీటీసీ గుండె బోయిన నాగమణి అధికారులను కోరారు. ఈగ్రామ సభలలో డిప్యూటీ తహశీల్దార్ జె.సుధాకర్‌నాయక్, వ్యవసాయాధికారి కె.రామారావు, ఇరిగేషన్ ఎఈ వంశీ, ఆర్‌ఐ స్వప్న, పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, అభిలాష్, రామకృష్ణ, ఎఈవోలు కిరణ్, రాజ్యలక్ష్మి, పూజిత మేఘన, జూనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తామని మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీలోని 2వ వార్డులో ఇందిరమ్మ ఆత్మీయ గ్రామ సభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తో కలిసి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, శానిటరి ఇన్స్‌పెక్టర్ దేవేందర్, వార్డ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నల్లపు రాజు, సోమ మల్లేశం, కోమల, పద్మ, భరత్ తదితరులు పాల్గొన్నారు.